
RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
# పీపుల్స్ డైరీ
సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
సంపుటి : 18 సంచిక : 185
Vol : 18 Issue : 185
Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044
వరంగల్, శనివారం 19 సెప్టెంబర్ 2026
Warangal, Saturday 19 September 2026
పేజీలు : 08 వెల రూ : 4-00
Pages : 08 Price : 4-00
www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com
Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

- రేవంత్‌రెడ్డికి అగ్నిపరీక్షే
- వెయ్యి రోజుల్లో ఒరిగిందేమిటి?
- జనాకర్షక పాలన ఏది?
- మిగిలిన రెండేళ్ల పాలన కీలకం...
- తీవ్రంగా శ్రమిస్తేనే రెండోసారి అధికారంలోకి...



# ముందున్న సవాళ్లు...
## ప్రజల నుంచి వ్యతిరేకత షురూ?

వల్లంపట్ల క్రిష్ణాకర్ - నెట్‌వర్క్ ఇన్‌చార్జి

వెయ్యి రోజులు దాటిన రేవంత్‌రెడ్డి పాలన జనామోదం పొందిందా అంటే రాజకీయ విశ్లేషకుల నుంచి లేదనే సమాధానమే వినిపిస్తోంది. రేవంత్‌రెడ్డి పరిపాలనపై పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగార్థులు పెద్దఎత్తున నమ్మకం పెట్టుకున్నప్పటికీ అనుకున్నమేర లక్ష్యాలను సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమువుతందనే విమర్శలే వ్యక్తమవుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలికి 2023 డిసెంబర్‌లో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు కీలక మలుపులో నిలిచింది. ప్రభుత్వం తన విజయాలను లెక్కిస్తుంటే.. బీఆర్ఎస్, బీజేపీలు వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. అయితే రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలను పక్కన పెడితే అసలు ప్రశ్న ఒక్కటే.. వెయ్యి రోజుల్లో ప్రజల జీవితాల్లో ఏం మారింది? మిగిలిన రెండేళ్లలో ఇంకా ఏం చేయగలడనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వెయ్యి రోజుల్లో చేయలేనిది మిగిలిన రోజుల్లో పూర్తిచేయగలడా? లేక అధికారాన్ని ప్రత్యర్థులకు అప్పగిస్తాడా అనేది చూడాల్సిందే.

(మిగతా 7లో...)

7లో

# దానంపై అనర్హత వేటు
## హైకోర్టు సంచలన తీర్పు..





**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** దానం నాగేందర్‌కు హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసింది. ఈ వ్యవహారం పై హైకోర్టులో కీలక వాదనలు జరిగాయి. దానం బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరటం పైన హైకోర్టులో దాఖలైన పిటీషన్ ను న్యాయస్థానం విచారణ చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ బీ–ఫారంతో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీచేయడం ఈ కేసులో కీలకంగా మారింది. ఈ పిటీషన్ ను విచారణ చేసిన న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించింది. బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్.. ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు గండ్ర మోహన్‌రావు, కే వివేక్‌రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు తెలిపారు. ముఖ్యంగా దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ బీ–ఫారంతో సికింద్రాబాద్ లోక్‌సభ (మిగతా 7లో...)

# 22-ఏ భూములపై హైలెవల్ కమిటీ

రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..

**సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్ చైర్మన్‌గా కమిటీ**




పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో ఇప్పుడు సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితా వ్యవహారం హాట్ హాట్ గా సాగుతోంది. దీనిపై ప్రతిపక్షాలు రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో గత కొంతకాలంగా భూ యజమానులను కలవరపెడుతున్న 'సెక్షన్ 22ఏ' నిషేధిత భూముల జాబితా వ్యవహారంపై రాష్ట్రప్రభుత్వం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక హై–లెవల్ కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.


భారత రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం.. ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలు, ప్రభుత్వ ఆస్తులు, మరియు రక్షణ అవసరాలకు సంబంధించిన కొన్ని కీలక ఆస్తుల

(మిగతా 7లో...)

# ములుగు గడ్డపై యువ చైతన్యం

- జనం ఆశల నాయకుడు పైడాకుల అశోక్
- సాధారణ కార్యకర్త నుంచి నాయకుడిగా....
- అశోక్ నాయకత్వంలో పార్టీకి జోష్
- మంత్రి సీతక్కకు నమ్మిన బంటు
- నేడు పైడాకుల అశోక్ జన్మదినం...

2లో



# భారత్ చమురు వేట...

- త్వరలో 'సముద్ర మధనం' షురూ.. ?
- సాగర గర్భంలో దాగిన చమురు కోసం భారీ ఆపరేషన్!



# సామాన్యుడికి ఉల్లి ఘాటు...

- సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి..
- పలుచోట్ల కిలో ఏకంగా 70రూపాయలు!

7లో



# అసైన్డ్ భూముల ఆక్రమణ

- కాజీపేట మండలం శ్యాంపేట శివారులో భాగోతం...
- ప్రభుత్వ భూమి ఆక్రమించి పట్టా భూమిగా మార్చిన ఘనులు
- అధికారుల సహాయ సహకారాలు..?
- బట్టుపల్లి ఎస్పార్ ప్రైమ్ పాఠశాల ఎదురు ఎకరాల కొద్దీ ఆక్రమణలు
- అమ్మకానికి, కొనుగోలుకు అసైన్డ్ భూమి ఎలా సాధ్యం?
- ఆక్రమించిన భూమిలో ప్రహరీ గోడ నిర్మాణాలు
- ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించే అధికారులెక్కడ..?

7వ పేజీలో..

17 ఏళ్ల బాలికపై సామూహిక హత్యాచారం..

మృతదేహాన్ని పీక్కు తిన్న కుక్కలు?

ఢిల్లీలో దారుణం

# మంటగలిసిన మానవత్వం



పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో మానవత్వం సిగ్గుతో తలదించుకునే దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. 17 ఏళ్ల బాలికపై ముగ్గురు మైనర్లు సహా నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడి, కత్తులతో పొడిచి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం ఆమె మృతదేహాన్ని ఒక బహిరంగ ప్రదేశంలో పడేయడంతో వీధి కుక్కలు దాన్ని పీక్కుతిన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. హత్య జరిగిన కొన్ని రోజులకు సెప్టెంబర్ 13న కుళ్లిపోయిన స్థితిలో ఉన్న బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవడంతో ఈ భయంకరమైన ఉదంతం (మిగతా 7లో...)

సంపుటి : 18
సంచిక : 185
Vol : 18
Issue : 185

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 19 సెప్టెంబర్ 2026
Warangal, Saturday 19 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

# ములుగు గడ్డపై యువ చైతన్యం



నేడు పైడాకుల అశోక్ జన్మదినం...

- జనం ఆశల నాయకుడు పైడాకుల అశోక్
- సాధారణ కార్యకర్త నుంచి నాయకుడిగా....
- అశోక్ నాయకత్వంలో పార్టీకి జోష్
- మంత్రి సీతక్కకు నమ్మిన బంటు
- సంస్థాగత నిర్మాణంలో అశోక్ దిట్ట...



పీపుల్స్‌డైరీ–ములుగు : రాజకీయం అంటే కేవలం పదవుల కోసం కాదు, ప్రజల గుండెల్లో నిలిచిపోవడమే అని నిరూపిస్తున్న యువ నాయకుడు, ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదినం నేడు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసే వరకు ఆయన సాగించిన ప్రయాణం నేటి యువతకు ఒక పాఠం, ఒక స్ఫూర్తి. ఇటీవల రెండోసారి కూడా డిసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై తన నాయకత్వంపై అధిష్టానానికి ఉన్న నమ్మకాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

**సామాన్యుడి నుండి నాయకుడి వరకు - స్ఫూర్తిదాయక ప్రస్థానం..**

ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా, సొంత కృషి, పట్టుదలతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అశోక్, ప్రతి అంచెను తన కష్టంతోనే అధిరోహించారు. ఎన్ఎస్‌యూఐ నుండి మొదలైన ఆయన ప్రస్థానం, యూత్ కాంగ్రెస్, మండల, జిల్లా స్థాయిల్లో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ క్రమంగా పార్టీలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. కార్యకర్తల కష్టం తెలిసిన నాయకుడిగా, వారి బాగోగులు చూసుకునే అన్నగా ఆయనకు జిల్లా వ్యాప్తంగా గుర్తింపు ఉంది.

**సీతక్క అనే శక్తికి - అశోక్ అనే ఆయుధం..**

ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర మంత్రి సీతక్క నాయకత్వం, ఆశీస్సులతో అశోక్ పార్టీని నడిపిస్తున్నారు.

ములుగు అంటే సీతక్క.. సీతక్క అంటే ములుగు. ఆ ఇనుప మహిళకు అత్యంత నమ్మకమైన, విశ్వసనీయమైన సహచరుడు అశోక్. సీతక్క చూపిన అభివృద్ధి బాటలో, ఆమె ఇచ్చిన దిశా నిర్దేశంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో అశోక్ కీలక పాత్ర పోషిస్తున్నారు.మంత్రి సీతక్క గెలిచిన ప్రతి ఎన్నికలోనూ - 2023 అసెంబ్లీ ఎన్నికల నుండి మొదలుకొని, ఇటీవల జరిగిన పార్లమెంట్, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు, ముఖ్యంగా ములుగు కొత్తగా మున్సిపాలిటీ అయిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసి, మొదటి చైర్మన్‌ను కాంగ్రెస్ నుండే గెలిపించుకునేలా చేయడంలో ఆమె విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నమ్మకమైన సైనికుడిగా అశోక్ నిలిచారు. "మా అక్క సీతక్క నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టం" అని ఆయన తరచూ చెబుతుంటారు. ఇదే ఆయనలోని వినయానికి, విధేయతకు నిదర్శనం.

**సంస్థాగత నిర్మాణంలో దిట్ట...**

అశోక్ డిసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ములుగు జిల్లా కాంగ్రెస్ లో పూర్తి జోష్ వచ్చిందని చెప్పాలి. గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరేసేలా, బూత్ లెవల్ నుండి పార్టీని బలోపేతం చేశారు. యువతకు పెద్దపీట వేస్తూ, కొత్త తరానికి అవకాశాలు కల్పిస్తూ పార్టీలోకి నూతన రక్తాన్ని తీసుకువచ్చారు. ఏ కార్యకర్త ఫోన్ చేసినా వెంటనే స్పందించే తత్వం, అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం ఆయనను మిగతా నాయకుల నుండి వేరుగా నిలబెడుతుంది.

**సేవా తత్పరుడు, నిరంతరం ప్రజల్లో..**

రాజకీయాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ అశోక్ ఎప్పుడూ ముందుంటారు. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే నాయకుడు. అందుకే ములుగు జిల్లాలో ఏ చిన్న కార్యక్రమం జరిగినా అశోక్ అన్న రావాల్సిందే అనేంతగా ప్రజల్లో కలిసిపోయారు.

**వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు...**

అశోక్ జన్మదినం సందర్భంగా జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సోషల్ మీడియా వేదికగా #HappyBirthdayAshokAnna అంటూ ట్రెండ్ చేస్తున్నారు. ములుగు జిల్లా రాజకీయ భవిష్యత్తులో అశోక్ మరింత కీలక పాత్ర పోషించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ప్రజా సేవలో, పార్టీ బలోపేతంలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, మంత్రి సీతక్క సారథ్యంలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ పార్టీ శ్రేణులతో పాటు అభిమానులు, ప్రజలు పైడాకుల అశోక్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.













# ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా...
# బహిరంగ పంచాయతీ భారీ సభను విజయవంతం చేయాలి



**భూపాలపల్లి సెప్టెంబర్ 18 పీపుల్స్ డైరీ..** వరంగల్ జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27వ తేదీన - కన్వెన్షన్ హంటర్ రోడ్డు హన్మకొండ లో మధ్యాహ్నం 12:00 గంటలకు జరగబోయే ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా బహిరంగ పంచాయతీ భారీ సభను విజయవంతం చేయాలని ప్రజలను మేధావి వర్గాలను విద్యార్థులను సామాజిక వేత్తలను వివిధ కుల సంఘాల నాయకులను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను మహిళలను యువతను సభకు ఆహ్వానిస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ మాజీ చీఫ్ జస్టిస్ ఆఫ్ హైకోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, బి సి ఎస్సీ ఎస్టీ జే ఏ సి - రాష్ట్ర చైర్మన్ డా.విశారదన్ మహరాజ్, జర్నలిస్ట్ తెలంగాణ విఠల్, పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ తదితరులు వస్తున్నారని పేర్కొనడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయిబాబా ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మేకల సుమన్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రదండి దేవేందర్ జిల్లా కోకన్వీనర్ జోగుల సమ్మన్న మాజీ జెడ్పిటిసి, భీమనాధుని సత్యనారాయణ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్ మాదిగ జాగృతి సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు పుల్ల అశోక్ శీలపాక హరీష్ మట్టెవాడ కుమార్ గుండ్ల ఓంకార్ శనిగరపు సంపత్ బచ్చల చిరంజీవి మిట్టపల్లి కుమారస్వామి బండారి దశరథం కొమ్ముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులకు గ్రామస్తులు సహకరించాలి

**వెంకటేశ్వరపల్లిలో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన**

**రేగొండ,కొత్తపల్లిగోరి, సెప్టెంబర్ 18 : పీపుల్స్ డైరీ..** కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్న నేపథ్యంలో ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం గ్రామంలో పర్యటించి రోడ్డు విస్తరణ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరంగల్ ఆర్‌డీ పర్యవేక్షక ఇంజినీర్ ఆర్.డి. ఫణి కుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్, ఏఈ, డీఈ తదితర ఇంజినీరింగ్ సిబ్బంది గ్రామానికి చేరుకుని రోడ్డు ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న స్థలం, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. గ్రామంలో రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు వెడల్పు చేస్తే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వాహనాల రాకపోకలకు కూడా సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు అభివృద్ధికి ఇంజినీరింగ్ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాడవేనా సరిత యుగేందర్, ఉపసర్పంచ్ పొన్నం రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని కుమారస్వామి పాల్గొన్నారు. రోడ్డు విస్తరణకు అధికారులు క్షేత్రస్థాయిలో



పరిశీలన చేపట్టడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గి, ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి

- **రవాణా రంగ కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ టౌన్ ; (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 18 :** రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను విద్యలో ప్రోత్సహించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ CSRలో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన CSR స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. "యువ మేధస్సుకు ప్రోత్సాహం – ఉజ్వల భవిష్యత్తుకు బాట" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, గార్డియన్లు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. జి. ముకుంద్ రెడ్డి, IAS, శ్రీమతి రక్షిత కె. కృష్ణమూర్తి, IPS, శ్రీ కుమార్ మెలుగారం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఊ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సుదర్శన్ హొల్లా బాల్నాడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు విద్యలో ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు అందిస్తున్న ప్రోత్సాహమని అన్నారు. "ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. IAS కావాలి, IAS కావాలి, డాక్టర్ కావాలి, ఇంజనీర్ కావాలి, అడ్వకేట్ కావాలి, లీడర్ కావాలి.. ఏది కావాలనుకున్నా ఆ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలి" అని మంత్రి సూచించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం సూచించినట్లుగా కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడాలని విద్యార్థులకు





మంత్రి పిలుపునిచ్చారు. రవాణా రంగంలో పనిచేస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని, విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల కష్టానికి తగిన గౌరవం తీసుకురావాలని కోరారు. "ఈరోజు మీకు అందుతున్న స్కాలర్‌షిప్‌ను ఒక మెట్టుగా భావించి, రేపు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కష్టపడాలి. మీ విజయం మీ తల్లిదండ్రుల కష్టానికి నిజమైన గౌరవం" అని మంత్రి అన్నారు.

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

రవాణా శాఖ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై కూడా మంత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్క చిన్న అజాగ్రత్త, నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు. "వాహనం నడిపేటప్పుడు మన ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి" అని మంత్రి అన్నారు. రోడ్ సేఫ్టీపై ప్రమాణం ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి మంత్రి రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు.

**ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిస్తాం.**

వేగ పరిమితులను అతిక్రమించం. మద్యం సేవించి వాహనం నడపం. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగిస్తాం. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించం. పాదచారులు, పిల్లలు, వృద్ధులు, ఇతర వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం. మన కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తాం. డ్రైవింగ్ లైసెన్స్ పొందడం హక్కుతో పాటు బాధ్యత కూడా అని మంత్రి పేర్కొన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలు, వాహన నియంత్రణ, రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైవింగ్ టెస్ట్, శిక్షణ, నిబంధనలపై అవగాహనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆటోలు, ఇతర రవాణా వాహనాలు నడిపే డ్రైవర్లు డ్రైవింగ్ నైపుణ్య పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. "మన లక్ష్యం జరిమానాలు విధించడం కాదు.. ప్రమాదాలను నివారించడం.

**మన లక్ష్యం భయపెట్టడం కాదు.. బాధ్యతను పెంచడం.**

మన లక్ష్యం ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడం" అని మంత్రి స్పష్టం చేశారు. రోడ్డు భద్రత కేవలం రవాణా శాఖ బాధ్యత కాదని, పోలీస్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి అన్నారు. "జాగ్రత్తగా నడుద్దాం.. సురక్షితంగా ప్రయాణిద్దాం.. మన ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడుదాం" అని మంత్రి పిలుపునిచ్చారు. సేఫ్ డ్రైవింగ్ – సేఫ్ జర్నీ – సేఫ్ లైఫ్ అనే సందేశంతో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావం పెంపొందించాలని కోరారు. RTO/డ్రైవింగ్ లైసెన్సింగ్ వంటి అంశాలు రవాణా శాఖ అధికారిక బాధ్యతల్లో భాగమేనని తెలంగాణ రవాణా శాఖ కూడా పేర్కొంటోంది.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని జయవంతం చేద్దాం

- **తెలంగాణ మలదశ ఉద్యమ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత**

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 18 :** ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా ఈనెల 21న హైదరాబాదులోని జలదృశ్యంలో వారి బాపూజీ విగ్రహానికి ఘనమైన నివాళులర్పిస్తున్నట్టు ఆయన తెలిపారు , బాపూజీ మాకు ఆత్మీయులని తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమానికి కీలక భూమిక పోషించాడని బాపూజీ ఆధ్యులు అని , బాపూజీ త్యాగానికి తెలంగాణ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు నేటి యువత బాపూజీని



ఆదర్శం తీసుకోవాలని ఆయన ఉద్యమ స్ఫూర్తిని పొందాలని ఆయన పేర్కొన్నారు బాపూజీ గారు 1915 సెప్టెంబర్ 27న వాంకిడి గ్రామములో జన్మించారని మూడు తరాల ఉద్యమ యోధుడిని 1969మంత్రి పదవిని తెలంగాణ కోసం తృణప్రాయంగా విడిచిపెట్టిన త్యాగధనుడని వారు కొనియాడారు తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరవం కోసం జీవితకాలం పోరాటం చేసిన తొలితరం నేత యోధుడు మన బాపూజీ అని ఆయన అన్నారు వారు నైజాం వ్యతిరేకంగా పోరు లో పాల్గొంటూ ఆంగ్ల పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం కిట్ ఇండియా ఉద్యమంలో భాగ్యస్వామ్యం అయ్యారని స్వతంత్ర సంగ్రామ ఉద్యమంలో మాత్మ గాంధీ గారితో మహనీయులతో పోరాటం చేసిన చరిత్ర బాపూజీ గారిని పేర్కొన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమం లో బాపూజీ గారు 98 సంవత్సరాలు ఉన్నప్పటికీ కూడా ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర దీక్ష నేటి యువత వారిని మరవబోదని ఆయన పేర్కొన్నారు ఆ మహానుభావుని ఈనెల 21న జరుగుతున్న వర్ధంతి కార్యక్రమంలో బాపూజీ గారికి కార్యక్రమం హాజరై వారికి ఘనమైన నివాళులు జలదృశ్యంలో జరుగనున్న 14 వర్ధంతి సభకు బాపూజీ అభిమానులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు

# బాలయ్యపల్లెలో భూ సర్వే పై గ్రామ సభ



**రేగొండ,గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 18 పీపుల్స్ డైరీ:** బాలయ్యపల్లె గ్రామంలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన సమస్యలు, భూ రికార్డుల్లో ఉన్న తేడాలు, హద్దుల వివాదాలు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల సమస్యలను ఆర్డీఓ, తహసీల్దార్, జీపీఓలు స్వయంగా తెలుసుకున్నారు. భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో రీ-సర్వే నిర్వహించడం ద్వారా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రీ-సర్వే అనంతరం భూముల హద్దులు, రికార్డుల్లో ఉన్న సమస్యలను పరిశీలించి సంబంధిత ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తొట్ల తిరుపతి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం లభించేలా అధికారులు చొరవ చూపడం అభినందనీయమన్నారు. రీ-సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిండి ప్రభాకర్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వెంటనే ప్రారంభించాలి

**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హసన్ పర్తి, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** వర్ధన్నపేట నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.200 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఎదురుచూపులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన ఆధునిక విద్య అందించేందుకు ఈ పాఠశాల కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమన్నారు. బాలికల వసతిగృహాల్లో భవనాలు, ప్రహరీలు, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు రాత్రివేళల్లోనూ భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# లస్మక్కపల్లిలో వీధి లైట్లు ఏర్పాటు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్**



**వీణవంక సెప్టెంబర్ 18( పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని లస్మక్క పల్లిలో గ్రామ సర్పంచ్ స్థానిక సంస్థ ఎలక్షన్లలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం సుమారు రూ.2 లక్షల విలువైన వీధి లైట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సహకారంతో ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గ్రామం నుంచి ఎస్సీ కాలనీ వరకు ప్రధాన రహదారిపై లైట్లను ఏర్పాటు చేయడంతో ప్రజలకు రాత్రి వేళల్లో రాకపోకలకు సౌకర్యంగా ఉండటంతో పాటు, రాత్రి సమయాల్లో భద్రతా పరంగా కూడా ప్రయోజనం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 'పోషణ్ మాసం' వేడుకలు



**భీమదేవరపల్లి:సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ ) :** జాతీయ పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమదేవరపల్లి ప్రాజెక్ట్,భీమదేవరపల్లి సెక్టార్ పరిధిలోని వంగర-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్ వైజర్ పారిజాతం మాట్లాడుతూ....గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన పోషకాల గూర్చి వివరిస్తూ,రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, క్రమం తప్పకుండా వేయించుకోవాల్సిన టీకాలు,ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు సాంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యురాలు అంజలి,అంగన్వాడీ టీచర్లు శారద,మమత,ఏఎన్ఎం స్వరూప,ఆశా కార్యకర్తలు, వి.ఓ గ్రూప్ సభ్యులు, గర్భిణులు,బాలింతలు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో శంకరపట్నం మండలానికి ద్వితీయ స్థానం



**శంకరపట్నం సెప్టెంబర్:18:పీపుల్స్ డైరీ:** కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 (ఖ-14) బాలికల వాలీబాల్ పోటీల్లో శంకరపట్నం మండలం ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతలకు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజకుమార్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు. క్రీడాకారులను అభినందించిన వారిలో శంకరపట్నం ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఎస్‌జీఎఫ్ మండల సెక్రటరీ ఆడెపు శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ కేశవపట్నం హెచ్ఎం సుభాష్, కేశవపట్నం సర్పంచ్ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దానం నాగేందర్ రాజీనామా చేయాలి

### దానం సుప్రీంకోర్టుకు వెళ్లకూడదన్న ఏలేటి



పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును బీజేపీ తీవ్రంగా స్వాగతించింది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ సుప్రీంకోర్టుకు వెళ్లే ప్రయత్నం చేయకుండా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దానం నాగేందర్ ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నందున, రేపే బీజేపీ తరఫున కేవియట్ పిటిషన్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను విలీనం చేసుకోవాలనే కాంగ్రెస్ కుట్రలకు ఈ తీర్పు చెంపపెట్టు అని, ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని పార్టీ మారిన మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కూడా హైకోర్టు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ప్రజాస్వామ్య విజయమని అభివర్ణించారు. ఆరు నెలల వ్యవధిలోనే రాజ్యాంగబద్ధమైన తీర్పు రావడం చారిత్రాత్మకమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ తీరుకు ఈ తీర్పు సరైన సమాధానమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, విలువలతో కూడిన రాజకీయం కోసం హైకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని మరింత పెంచాయని అభిప్రాయపడ్డారు.

## దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్.. ఎమ్మెల్యేగా అనర్హత వేటు!

### స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మాసనం-ఖైరతాబాద్ స్థానం ఖాళీగా అయినట్లు స్పష్టీకరణ



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆయనపై అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనలను ఆయన ఉల్లంఘించారని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ 2026 మార్చి 11న పిటిషన్లను తిరస్కరించిందని పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పీకర్ నిర్ణయంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయాన్ని స్పీకర్, ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది. దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును తొలుత సెప్టెంబర్ 16న వెలువరించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.

## గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం

### గోపన్‌పల్లిలో పక్కకు ఒరిగిన భవనం.. పరుగుతీసిన స్థానికులు

హైదరాబాద్, గచ్చిబౌలి పరిధిలోని గోపన్‌పల్లిలో ఓ నాలుగంతస్తుల భవనం ప్రమాదకరంగా పక్కకు ఒరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. భవనం ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉండటంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గోపన్‌పల్లిలో కేవలం 50 గజాల స్థలంలోనే ఈ నాలుగంతస్తుల భవనాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం ఈ కట్టడం ఒక్కసారిగా ఒకవైపునకు ఒరిగిపోయింది. సమాచారం అందిన వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. భవనం కూలిపోయే ప్రమాదం పొంచి ఉండటంతో అధికారులు దానిని కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా సమీపంలోని ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనతో గోపన్‌పల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ ఇళ్లపై భవనం కూలితే పెను ప్రమాదం సంభవిస్తుందని చుట్టుపక్కల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మొబైల్‌లో బాల్యం బందీ...పిల్లలను తప్పుదోవ పట్టిస్తున్న సాంకేతికత

- కాయిన్‌బాక్స్‌ల నుంచి స్మార్ట్‌ఫోన్ల దాకా..
- పూర్తిగా మారిపోయిన జీవనశైలి
- ఒకప్పుడు వీధుల్లో పిల్లల ఆటలు.. ఇప్పుడు మొబైల్ తెరలపైనే సందడి
- ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు ఫోన్‌తోనే సహవాసం
- వీధి ఆటలకు స్వస్తి.. మొబైల్ ఆటలకు శ్రీకారం
- యువకులు, పెద్దలు సైతం మొబైతోనే సహవాసం



**పీపుల్స్ డైరీ, గణపురం:** ఒకప్పుడు సాయంత్రం అయ్యిందంటే చాలు.. వీధుల్లో పిల్లల సందడి కనిపించేది. ఒకచోట చేరి ఆటలు ఆడుతూ, కబుర్లు చెప్పుకుంటూ సమయం గడిపేవారు. ఇప్పుడు ఆ దృశ్యం అరుదవుతోంది. ఆటస్థలాలకు వెళ్లాల్సిన పిల్లలు స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ముందు కూర్చుంటున్నారు. అన్నం తినాలన్నా వీడియో.. ఖాళీగా ఉన్నా వీడియో.. నిద్రపోయే ముందు కూడా ఫోనే. వీధుల్లో వినిపించిన పిల్లల నవ్వులు తగ్గి.. మొబైల్‌లోని శబ్దాలే ఎక్కువవుతున్నాయా?. టెక్నాలజీని వాడాలి.. కానీ అదే మనల్ని వాడుకునే స్థాయికి చేరకూడదు. పిల్లల చేతుల్లో ఫోన్ కంటే.. ఆటబంతి కనిపించినప్పుడే ఆ పాత సందడి మళ్లీ వస్తుంది. లేదంటే రేపటి తరానికి వీధుల్లో ఆడిన ఆటలు జ్ఞాపకాలుగా.. ఫోన్ స్క్రీన్ మాత్రం జీవితంగా మిగిలే ప్రమాదం ఉంది. ఒకప్పుడు ఫోన్ అంటే ఏమిటో కూడా తెలియని రోజులు.. అత్యవసరంగా ఎవరితోనైనా మాట్లాడాల్సి వస్తే కిరాణా దుకాణాల వద్ద ఉండే కాయిన్‌బాక్సులే ఆధారం. కాయిన్ బాక్స్ లో నాణెం వేసి నంబర్ తిప్పి దూరంగా ఉన్న బంధువులతో మాట్లాడిన రోజులు. ఎవరి ఇంట్లోనైనా ఫోన్ ఉందంటే ఆ ఇంటి చుట్టూ అవసరమైనప్పుడు వెళ్లి సమాచారం తెలుసుకునేవారు. అప్పట్లో ఫోన్ ఒక సౌకర్యం మాత్రమే.. జీవితం మాత్రం మనుషుల మధ్యనే సాగేది. కాలం మారింది.. సాంకేతికత పరుగులు తీసింది.. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా స్మార్ట్‌ఫోన్ కనిపిస్తోంది. ఉదయం నిద్ర లేవగానే మొబైల్ కోసం వెతకడం.. నిద్రపోయే ముందు ఫోన్ చూడడం చాలామందికి నిత్యకృత్యంగా మారింది. ఫోన్ కేవలం మాట్లాడటానికే పరిమితం కాకుండా వార్తలు చదవడం, వీడియోలు చూడడం, సామాజిక మాధ్యమాల్లో గడపడం, ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేయడం, డబ్బులు పంపడం, బిల్లులు చెల్లించడం ఇలా జీవితంలోని అనేక పనులకు కేంద్రంగా మారిపోయింది. ఒకప్పుడు మనిషి అవసరానికి ఫోన్ ఉపయోగించేవాడు.. ఇప్పుడు ఫోన్ అవసరాలకు మనిషి సమయం కేటాయిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా చిన్నారుల విషయంలో మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు పుస్తకాలు పక్కన పెట్టి బయటకు పరుగులు తీసేవారు. వీధిలోని పిల్లలంతా ఒకచోట చేరి ఆటలు ఆడుతూ సందడి చేసేవారు. దాగుడుమూతలు, బంతి ఆటలు, కబడ్డీ, కోతికొమ్మచ్చి వంటి ఆటలతో సాయంత్రం సమయం ఎలా గడిచేదో తెలియని పరిస్థితి. ఒకరి ఇంటి ముందు మరొకరు కూర్చొని కబుర్లు చెప్పుకోవడం, పెద్దలను పలకరించడం, పండుగలు, శుభకార్యాల సమయంలో అందరూ కలిసి గడపడం అప్పటి జీవనశైలిలో భాగంగా ఉండేది. ఇప్పుడు ఆ దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆటస్థలాలు ఉన్నా పిల్లల చేతుల్లో బంతులు కనిపించడం కంటే మొబైల్ ఫోన్లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బయటకు వెళ్లి స్నేహితులతో ఆడాల్సిన వయసులో కొందరు చిన్నారులు గంటల తరబడి మొబైల్ తెరలను చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ఒకే ఇంట్లో ఉన్న పిల్లలు కూడా ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకోవడం కంటే ఒక్కొక్కరు ఒక్కో ఫోన్‌లో నిమగ్నమవుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇక భోజన సమయాల్లోనూ స్మార్ట్‌ఫోన్ ప్రభావం కనిపిస్తోంది. గతంలో పిల్లలకు అన్నం తినిపించేందుకు తల్లులు, అమ్మమ్మలు, నానమ్మలు కథలు చెబుతూ ముద్దలు పెట్టేవారు. చంద్రుడిని చూపిస్తూ, పాటలు పాడుతూ పిల్లలను భోజనానికి అలవాటు చేసేవారు. ఇప్పుడు చాలా ఇళ్లలో పిల్లలు అన్నం తినాలంటే ముందుగా చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫోన్‌లో కార్టూన్ లేదా వీడియో పెట్టిన తర్వాతే పిల్లలు భోజనం చేయడం సాధారణంగా మారుతోంది. పెద్దల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంట్లో కుటుంబ సభ్యులంతా ఒకచోట ఉన్నా ఎవరి చేతిలో వారి ఫోన్ ఉండటం కనిపిస్తోంది. పక్కనే కూర్చున్న వ్యక్తితో మాట్లాడటానికి సమయం లేకపోయినా.. దూరంగా ఉన్నవారితో సామాజిక మాధ్యమాల్లో చాటింగ్ చేయడానికి మాత్రం సమయం కేటాయిస్తున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రత్యక్ష సంభాషణలు తగ్గుతున్నాయనే భావనకు ఈ పరిస్థితులు అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు వీధి చివర కూర్చొని గంటల తరబడి మాట్లాడుకున్న పెద్దలు.. ఇప్పుడు అదే సమయాన్ని మొబైల్ తెరపై గడుపుతున్నారు. సాంకేతికతను పూర్తిగా తప్పుబట్టలేం. ఫోన్ ద్వారా అనేక పనులు సులభమయ్యాయి. అత్యవసర సమయంలో వెంటనే సమాచారం అందించుకోవచ్చు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, వైద్యం, బ్యాంకింగ్ వంటి అనేక రంగాల్లో స్మార్ట్‌ఫోన్ ఉపయోగకరంగా మారింది. అయితే అవసరానికి మించి వినియోగం అలవాటుగా మారినప్పుడు సమస్య మొదలవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా చిన్నారుల విషయంలో ఫోన్ వినియోగానికి తల్లిదండ్రులు పరిమితులు విధించాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు. ఒకప్పుడు పిల్లల ఆటలతో మారుమోగిన వీధులు.. ఇప్పుడు నిశ్శబ్దంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కుటుంబ సభ్యుల మాటలతో సందడిగా ఉండే ఇళ్లు.. ఇప్పుడు ఒక్కో మూలలో ఒక్కో ఫోన్ స్క్రీన్ వెలుగుతో కనిపిస్తున్నాయి. సాంకేతికత మన చేతికి ప్రపంచాన్ని తీసుకొచ్చింది.. కానీ అదే సమయంలో మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మనకు దూరం చేస్తోందా? అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కాయిన్‌బాక్స్ కోసం ఎదురుచూసిన తరం నుంచి.. ఫోన్ లేకుండా ఉండలేని తరానికి మారిన జీవనశైలి ఇది. అప్పట్లో ఫోన్ ఒక అవసరం.. ఇప్పుడు ఫోన్ ఒక అలవాటు. ఒకప్పుడు పిల్లలు వీధుల్లో ఆటలతో బాల్యాన్ని ఆస్వాదించేవారు.. ఇప్పుడు అదే బాల్యం మొబైల్ తెరల్లోనే గడిచిపోతోందా? అన్న ఆలోచన తల్లిదండ్రులు, పెద్దల్లో మొదలవుతోంది.

అరచేతిలో ప్రపంచం వచ్చింది.. కానీ ఆ అరచేతిలోనే బాల్యం బందీ అయిందా? మనిషి చేతిలో ఫోన్ ఉందా.. ఫోన్ చేతిలో మనిషి ఉన్నాడా..? రేపటి తరానికి మనం ఇచ్చేది స్మార్ట్‌ఫోన్ మాత్రమేనా.. లేక ఫోన్‌ను పక్కన పెట్టి నవ్వుకునే బాల్యాన్ని కూడా ఇస్తామా? ఎందుకంటే.. ఫోన్‌లో కోల్పోయిన ఒక్క నిమిషాన్ని తిరిగి పొందొచ్చు. కానీ ఫోన్ కోసం కోల్పోయిన బాల్యం.. తిరిగి రాదు!

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం

- నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం



**జమ్మికుంట, సెప్టెంబర్ 18పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ అలాం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ శ్రీ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ శ్రీమతి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చ నున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం మరియు పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణం లో నిమజ్జన కార్యక్రమా న్ని నిర్వహించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలి

- విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ప్రభుత్వాన్ని కోరిన
- విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం ....
- వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజావేదిక



**సైదాపూర్ సెప్టెంబర్ 18 ( పీపుల్స్ డైరీ ) :** వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఆయన అన్నారు విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు బాలలు పనులు చేయకండి పలక బలపం పట్టేయండి తల్లిదండ్రులను వేడుతూ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారి విద్యార్థులను చేర్పించాలని ఆయన వేడుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు బాలల హక్కులను కాల రాయవద్దని కోరారు బాలలకు స్వచ్ఛగా ఉండే వాతావరణాన్ని కల్పించాలని ప్రతి చిన్న విషయంలో పిల్లలను మందలించవద్దని తల్లిదండ్రులను కోరారు బాలలు బడిలో ఉండాలని కానీ పనిలో ఉంటే నేరమన్నారు ఇటికబట్టీలు కారికానాల్లో హోటల్లో బాలల చే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దాం అని ఆయన అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు బాలల ప్రగతి కోసం పునాదులు వేద్దామని అన్నారు బాల కార్మిక చట్టాలు పకడిబందిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు బాల కార్మిక లేని వ్యవస్థను నిర్మూలిద్దామని పేర్కొన్నారు పిల్లలు దేశ సంపదని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు వారు అన్నారు బాల కార్మికులు గుర్తించి బడిలో చేర్పిద్దాం విద్యాబుద్ధులు నేర్పిద్దాం ఆయన కోరారు దేశానికి స్వతంత్రం సిద్ధించి అప్పటికే 79 వసంతాలు పూర్తి చేసుకున్న ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండడం చాలా బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు బాలల హక్కులు మొత్తం 54 హక్కులను నాలుగు విధాలుగా వర్గీకరించారు అవి జీవించే హక్కు అభివృద్ధి చెంది హక్కు రక్షణ పొందే హక్కు భాగస్వామ్యపు హక్కు పిల్లల హక్కులు ఎవలు కాలు రాయవద్దని ఆయన పేర్కొన్నారు పిల్లల విద్యా హక్కును సమగ్రగా పరిరక్షించుకోవడానికి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు కేటాయించాలని ఆయన కోరారు పని మానేసిన బడికి వస్తున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని లేదా అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో వీరికి ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు విద్యార్థి దశ నుండి స్వయం శక్తితో అభివృద్ధికి నాంది పలకాలన్నారు విద్యార్థి దశలో సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం పై దృష్టి పెట్టాలన్నారు విద్యార్థి దశలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు విద్యార్థులు దోహదపడాలని పేర్కొన్నారు మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూల కోసం మేము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు

# రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- రీసర్వే ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న కలెక్టర్ చిత్రా మిశ్రా
- ఉల్లంపల్లిలో రీసర్వే,ఆయిల్ పామ్ నర్సరీ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**చిగురుమామిడి,సెప్టెంబర్ 18(పీపుల్స్ డైరీ):** భూముల రీసర్వేను నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కరీంనగర్ ఆర్డీవో షర్మిలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు జరిగిన పురోగతిపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్



మాట్లాడుతూ రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించాలని, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అధునాతన సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున,హద్దుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా రికార్డు చేయాలని ఆదేశించారు.కాగా గ్రామంలో రెండు బృందాలు రీసర్వే నిర్వహిస్తున్నాయని,ఇప్పటివరకు 605ఎకరాల సర్వే పూర్తయిందని తహసీల్దార్ కనకయ్య కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఉల్లంపల్లి లోని ఓదెల మల్లన్న గుట్ట వద్ద ఆయిల్ పామ్ నర్సరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన వివరాలను ఆర్డీవో షర్మిల,తహసీల్దార్ కనకయ్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రోటోకాల్ పాటిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నర్సరీ ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనకయ్య,సర్పంచ్ అలువాల శంకర్,ఆర్ఐ నాగరాజు,సర్వే సిబ్బంది,పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- గునుకులపల్లి - చిగురుమామిడి రోడ్డు మార్గాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**చిగురుమామిడి,సెప్టెంబర్ 18(పీపుల్స్ డైరీ) :** చిగురుమామిడి మండల కేంద్రం నుండి లంబాడిపల్లి మీదుగా గునుకులపల్లి వరకు నిర్మించ తలపెట్టిన ఇంటర్మీడియట్ రోడ్డు (5.5 మీటర్ల వెడల్పు) మార్గాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,కరీంనగర్ ఆర్డీఓ షర్మిలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 7.5కిలోమీటర్ల పొడవున ఈ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో 6.5కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి హ్యామ్ పథకం కింద ఇప్పటికే నిధులు మంజూ రయ్యాయని, ప్రస్తుతం ఈ ప్రక్రియ టెండర్ దశలో ఉందని వెల్లడించారు.మిగిలిన ఒక కిలోమీటర్ మేర రోడ్డు నిర్మాణానికి సంబంధించి కలెక్టర్ రూట్‌ను గ్రామాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కనకయ్య,ఇంజనీరింగ్ అధికారి జనార్దన్‌లను రోడ్డు విస్తరణ, భూసేకరణ తదితర వివరాలను అడిగి తెలుసుకు న్నారు.మిగిలిన నిధుల మంజూరు కోసం త్వరితగతిన సమగ్ర ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఇంజనీ రింగ్ అధికారులను ఆదేశించారు. లంబాడిపల్లి మీదుగా గునుకులపల్లి,చిగురుమామిడి వరకు నిర్మించే ఈ రోడ్డు వల్ల ఇందుర్తి, ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లి గ్రామాలకు నేరుగా రవాణా సౌకర్యం మెరుగుపడు తుందని, ఈ రోడ్డు అందుబాటు లోకి వస్తే ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణ సమయం,దూర భారం గణనీయంగా



తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సర్పంచ్ గురుకుల మధుసూదన్ రెడ్డి,కలెక్టర్ వెంట డీపీఆర్ఈ జనార్ధన్,పీఆర్ ఏఈ నిరంజన్ రెడ్డి,ఆర్ఐ చిర్ర నాగరాజు,ఉపసర్పంచ్ గునుకుల లతఅశోక్ రెడ్డి,స్థానిక రెవెన్యూ,ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం
- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన సిపి గౌస్ అలం



**వీణవంక సెప్టెంబర్ 19( పీపుల్స్ డైరీ) :** మండలంలోని కోర్కల్ గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన సిపి గౌస్ అలం కోర్కల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు చిన్నారులు మొక్కలకు గల విశిష్టతను వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమ పూజలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో దేవాలయానికి హాజరైన కమిషనర్ కి దేవాలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలోకి మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతుల తో హాజరై సిపి గౌస్ అలం ను శాలువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. గ్రామంలో పోలీసుల వ్యవస్థలో భాగంగా నేరాల నియంత్రణలో కీలకపాత్ర పోషించే సీసీటీవీ లు గ్రామస్తుల సహకారంతో స్థానిక పోలీసులు ఏర్పాటు చేసిన పది సీసీటీవీ లను హుజురాబాద్ ఏసిపి మాధవి తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో సీసీటీవీల పర్యవేక్షణ ఎంతో కీలకమని వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే స్వామి కంటి వైద్యశాల వైద్యులు జమ్మికుంట లో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల కార్యక్రమంలో హాజరై కంటి చూపు లోపించిన వారికి కంటి అద్దాలు పంపిణీ స్థానిక పోలీస్ స్టేషన్లో పిల్లల విడిది కోసం మినీ పార్క్ ఏర్పాటు కొరకు సిపి గౌస్ అలాంని కోరగా వెంటనే స్పందించి పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి నిధులు మంజూరు చేయగా దాన్ని స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో నిమగ్న వేడుకలును మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిమగ్నం రోజు ఊరేగింపులో గొడవలకు తావు లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్కల్ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ వీణవంక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్ హుజరాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట రూరల్ సిఐ పులి వెంకట్ స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి ఎ ఎస్సై వెంకట్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య అశోక్ కానిస్టేబుల్ సురేష్ కోమల్, ప్రణయ్, రవి,శ్రీధర్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు

# మహా గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాదం

**రేగొండ సెప్టెంబర్ 18 పీపుల్స్ డైరీ..** రేగొండ మండలంలోని రూపిరెడ్డి పల్లి గ్రామంలో మహాగణపతి యూత్ ఆధ్వర్యంలో వినాయక స్వామి వారి సన్నిధిలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులు, గ్రామస్థులకు మహా అన్నదానం చేపట్టారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహా గణపతి స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహా



అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు, భక్తులు, గ్రామస్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# నిజామాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో తీవ్ర విషాదం

## రివాల్వర్ మిస్‌ఫైర్ అయి ఆర్ఐ సతీశ్ మృతి



నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈ ఉదయం తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. విధులు ముగించుకుని తన సర్వీస్ రివాల్వర్‌ను శుభ్రం చేసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హెచ్. సతీశ్ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసు వర్గాలు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం... ఆర్ఐ సతీశ్ తన విధులు పూర్తి చేసుకున్న అనంతరం హెడ్‌క్వార్టర్స్‌లో తన సర్వీస్ ఆయుధాన్ని శుభ్రం చేసే క్రమంలో ఈ దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.నిజాయతీగల అధికారిగా పేరుపొందిన ఆర్ఐ సతీశ్ మృతి చెందడంతో జిల్లా పోలీసు శాఖ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకోగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరైన కేటీఆర్

## ఫార్ములా ఈ-రేసు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్




కోర్టుకు హాజరైన కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వరరావు రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ అభ్యంతరాలు ఫార్ములా ఈ–రేస్ వ్యవహారంలో నమోదైన కేసు విచారణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా న్యాయస్థానం ముందుకు వచ్చారు.గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ–రేస్ కోసం హెచ్ఎండీఏ నిధుల నుంచి సుమారు రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండా, ఆర్థిక నిబంధనలు, ప్రామాణిక విధివిధానాలను ఉల్లంఘించి ఈ నిధులను కేటాయించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఏసీబీ సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు, నిందితులకు ఇదివరకే సమన్లు జారీ చేసింది. గత విచారణ సమయంలో కేటీఆర్ వ్యక్తిగత కారణాల వల్ల మినహాయింపు కోరగా, విచారణ ఈనాటికి వాయిదా పడటంతో ఆయన ప్రత్యక్షంగా హాజరయ్యారు.

# తండ్రి మందలించాడని ఉరేసుకొని విద్యార్థి మృతి

**సైదాపూర్ సెప్టెంబర్ 18 ( పీపుల్స్ డైరీ) :** ఆకునూరు గ్రామానికి చెందిన బొజ్జ హర్షవర్ధన్ (17) అనే యువకుడు కళాశాలకు సక్రమంగా వెళ్లడం లేదని తండ్రి బొజ్జ ఉప్పలయ్య మందలించడంతో మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం సుమారు 1:30 గంటలకు ఇంట్లో దూలానికి లుంగితో ఉరి వేసుకుని ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి కిందికి దించి 108కు సమాచారం ఇచ్చారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తన కుమారుడి మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని తండ్రి ఉప్పలయ్య తెలిపాడు.ఈ ఘటనపై పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి హుజురాబాద్ కు తరలించినట్లు వారు తెలిపారు



# ఎస్సారెస్పీ భూముల్లో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

## ప్రభుత్వ అవసరాలకు వినియోగంపై ఆరా-సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం



**సైదాపూర్ సెప్టెంబర్ 18 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) భూములను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు నాలుగు సర్వే నంబర్ల పరిధిలో విస్తరించి ఉన్న 24 ఎకరాల భూమి ప్రస్తుత స్థితిగతులు, వినియోగంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలాన్ని భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం వినియోగించుకునే అవకాశం ఉందా? అన్న కోణంలో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ నుంచి భూమికి సంబంధించిన పూర్వాపరాలను ఆరా తీశారు. భూమికి సంబంధించిన సర్వే నంబర్లు, మొత్తం విస్తీర్ణం, రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ సర్వేయర్ మనోజ్ రావు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కబడ్డి టీం క్యాంపుని సందర్శించిన జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 18 :** హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో సిద్దిపేట జిల్లా జూనియర్ కబడ్డీ టీం క్యాంపు ని సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కుంటానోళ్ల శివకుమార్, హుస్నాబాద్ లో కబడ్డీ కి ఉన్న ఆదరణ చూసి గౌరవ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు క్రీడాకారులకు క్యాంపు ఏర్పాటు చేయడానికి లాడ్జింగ్, బోర్డింగ్,మెడికల్ మరియు క్రీడా దుస్తులు అందించడం చాల అభినందనీయం రాబోయే రోజులలో హుస్నాబాద్ ప్రాంతాన్ని కబడ్డీ క్రీడల కోసం ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి సహాయసహకారాలు అందించాలని కోరుతూ ఈ క్యాంపు ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోని రాష్ట్రంలో జిల్లాకు పేరు తీసుకురావాలి తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే శివకుమార్, ఉపాధ్యక్షులు గద్దల రమేష్,కోశాధికారి కె సత్యం,హుస్నాబాద్ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెన్న రాజు, ప్రధాన కార్యదర్శి మాడక కృష్ణ, నియోజకవర్గ స్పోర్ట్స్ సభ్యులు బంక చందు, హుస్నాబాద్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పులికాశి రమేష్,కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చాతావేణి చందు, గజ్వేల్ = కాలనీ కబడ్డీ క్లబ్ అధ్యక్షులు నవీన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు

# విజయవంతమైన 'వన్‌వే' విధానం..

**కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు!**



పంజాగుట్ట నుంచి చెక్‌పోస్ట్ వరకు 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిపాదించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళిక మారింది. ఇటీవల ప్రవేశపెట్టిన 'వన్‌వే' విధానం ట్రాఫిక్ సమస్యను చాలావరకు పరిష్కరించడంతో, రూ.1090 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు.గతంలో కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఏడు జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా వాహనదారులు నిమిషాల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే, నిర్మాణ పనుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వన్‌వే విధానం ఊహించని ఫలితాలనిచ్చింది. ప్రస్తుతం వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా ప్రయాణిస్తున్నాయి. దీంతో, వేల కోట్లు ఖర్చు చేసి బహుళ ప్రాజెక్టులు చేపట్టడం అనవసరమని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.కొత్త ప్రణాళిక ప్రకారం, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీనివల్ల ఐటీ కారిడార్ నుంచి పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు సిగ్నల్ చిక్కులు లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి భూసేకరణ, నిర్మాణ వ్యయం రూపంలో రూ.1000 కోట్లకు పైగా ఆదా కానుంది. పాత ప్లాన్ ప్రకారం 237 ఆస్తులను సేకరించాల్సి ఉండగా, కొత్త కారిడార్‌తో ఆ భారం గణనీయంగా తగ్గనుంది.ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఇప్పటికే పనులు మొదలుపెట్టిన చోట్ల వాటిని నిలిపివేసి, రోడ్లను పునరుద్ధరించనున్నారు. ఈ నూతన ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించాల్సి ఉంది.

# ఏళ్ల నిరీక్షణకు తెర.. టీజీఎస్‌ఆర్టీసీలో ఎన్నికల నగారా

**అక్టోబర్ 9న పోలింగ్, 17న ఓట్ల లెక్కింపు..విడుదలైన ఆర్టీసీ ఎన్నికల పూర్తి షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ ఎట్టకేలకు విడుదలైంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, యాజమాన్యం ఎట్టకేలకు తేదీలను ఖరారు చేసింది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవానికి 2018లోనే ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వం వీటిని జరపలేదు. దీంతో కార్మికుల నిరీక్షణ సుదీర్ఘంగా కొనసాగింది.ఈ ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు పొందే సంఘానికే కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏ, సర్వీస్ నిబంధనల వంటి కీలక అంశాలపై యాజమాన్యంతో మరియు ప్రభుత్వంతో అధికారికంగా చర్చలు జరిపే హక్కు ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలను కార్మిక సంఘాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి.రాష్ట్ర, రీజనల్ స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. రీజనల్ స్థాయిలో ఆఫీసర్ హోదాలో ఉన్నవారు మినహా, మిగిలిన కార్మికులు, ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తాజా షెడ్యూల్ విడుదలవడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది.

# ముగింపు దిశకు వానకాలం...

**రుతుపవనాల తిరుగమనంపై ఐ ఎం డి (ఐఎండి) కీలక ప్రకటన**

న్యూఢిల్లీ దేశ వ్యవసాయం రంగానికి జీవన ధారమైన నైరుతి రుతుపవనాల తిరుగమనంపై భారత వాతావరణ శాఖ ఐ ఎన్ డి కీలక ప్రకటన చేసింది సెప్టెంబర్ 19 నాటికి పశ్చిమ రాజస్థాన్లోని కొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు ఉపసంహరణకు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని తెలిపింది సాధారణంగా కేరళ గుండా రాష్ట్రంలోకి ప్రవేశించి నైరుతి రుతుపవనాలు రాజస్థాన్ నుంచి ఉపరసంహరించే సమరించుకుంటాయి నైరుతి రుతుపవనాల తిరోగమన నేపథ్యంలో పశ్చిమ రాజస్థాన్లో సెప్టెంబర్ 14 నుంచి 17 వరకు అక్కడక్కడ ఉరుములతో మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని ఐఎండి ఐఎండి అంచనా వేసింది సెప్టెంబర్ 19 నుంచి వాతావరణం పొడిగా మారుతుందని తెలిపింది అయితే రాజస్థాన్లో ఋతుపవనాలు ఉపసంహరణ మొదలైనప్పటికీ మధ్య తూర్పున దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాలలో సేఫ్ సెప్టెంబర్ 19 నుంచి వాతావరణం పొడిగా మారుతుంది అని తెలిపింది అయితే రాస్తాన్లోని రుతుపవనాలు ఉపసంహరణ మొదలైనప్పటికీ మధ్య తూర్పు దక్షిణ భారతదేశంలో పాలు ప్రాంతాల్లో సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించిందని కాంగ్రెస్ నాయకులు పాకాల పరశురాం తెలిపారు ఎలినోవా దృష్టిలో పెట్టుకొని రైతులు ఆరు తడి పంటలు వేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాకాల పరశురాం తెలిపారు

# అంబేద్కర్ కల్పిత నాయకుడు కాదు.. కలియుగ నాయకుడు

**భీమదేవరపల్లిలో దళిత సంఘాల రాస్తారోకో**

**భీమదేవరపల్లి సెప్టెంబర్18 (పీపుల్స్ డైరీ ) :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్‌తో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తూ,ఆర్ఎస్ఎస్ మనువాదులు కుట్రలు పన్నుతున్నారని దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల నాయకులు రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

**దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ...**

అంబేద్కర్ ఒక 'కల్పిత నాయకుడు' అని డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం అజ్ఞానమేనని,ఆయన దేశ ప్రజల గుండెల్లో నిలిచిన 'కలియుగ నాయకుడు' అని స్పష్టం చేశారు.ఈ కుట్ర వెనుక రాజ్యాంగాన్ని రద్దు చేసి, మనుస్మృతిని అమల్లోకి తేవాలనే మనువాద కుట్ర ఉందన్నారు.గతంలో బీజేపీ ఎంపీ అనంత్ హెగ్డే చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. చారిత్రక సత్యాలు కల్పితాలా?: మహద్ చెరువు పోరాటం, కాలారామ్ ఆలయ ప్రవేశం, మూక్ నాయక్ పత్రిక, స్త్రీల-కార్మికుల హక్కుల సాధన,



రాజ్యాంగ రచన, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలు... ఇవన్నీ కల్పితాలా? అని ప్రశ్నించారు.ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జ్ఞానాన్ని గౌరవిస్తుంటే,మనువాదులు జీర్ణించుకోలేక చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌తో పాటు, ఆయన వెనుక ఉన్న మనువాదులపై వెంటనే 'దేశద్రోహం' కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు,అంబేద్కర్ విగ్రహాలు మరియు చిత్రపటాలను అవమానించే చర్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకోవడానికి దళిత, బహుజన సమాజం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, మాట్ల వెంకటస్వామి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడ్గుల అశోక్, మంగ రాంచంద్రం, గొల్లెన ప్రవీణ్, మండల సురేందర్, వేల్పుల ప్రశాంత్, తాళ్ళపల్లి ఆశీర్వాదం, పెండ్యాల కుమారస్వామి, మాడ్గుల ఈశ్వరయ్య, కండె రమేష్, కండె సుధాకర్, పార్నందుల సురేష్, మాడ్గుల ప్రభుదాస్, బుసమల్ల రాజు, తాడూరి చిరంజీవి, రేణుకుంట్ల భిక్షపతి, రేణుకుంట్ల ప్రసాద్, అంబాల చక్రపాణి, తాళ్ళపల్లి రాజయ్య, నాగిళ్ళ చందర్, కాదాసు ప్రవీణ్, మాడ్గుల ప్రణయ్, ఎర్రబెల్లి దిలీప్, కనకం రమేష్, జకినపల్లి రాజు, కనకం రాజ్ కుమార్, తాడూరి సన్ని తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి..ఓటీఆర్‌కు టెస్ట్ మిల్లింగ్ నిర్వహించాలి

**పది రోజులుగా సమ్మె.. తహసీల్దార్‌కు వినతి**

**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబరు 18 :** రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హుస్నాబాద్, అక్కన్నపేట రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు పది రోజులుగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఒక క్వింటాల్ ధాన్యానికి 67 కిలోల బియ్యం రావాలనే నిబంధనను పునఃపరిశీలించి టెస్ట్ మిల్లింగ్ నిర్వహించాలని కోరారు. ఎఫ్‌సీఐ నిబంధనలను కొంత సడలించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యం నాణ్యత కలిగిన ధాన్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ధాన్యం నాణ్యత ఆధారంగా బియ్యం దిగుబడి నిష్పత్తిని నిర్ణయించాలని తెలిపారు. ఓటీఆర్ ను ఖరీఫ్, రబీ సీజన్లకు వేర్వేరుగా టెస్ట్ మిల్లింగ్ ఆధారంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. క్వింటాలుకు ప్రస్తుతం ఇస్తున్న మిల్లింగ్ ఛార్జీని రూ.10 నుంచి రూ.150కు పెంచాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఛార్జీలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పౌరసరఫరాల శాఖ కు సంబంధించిన పెండింగ్



మిల్లింగ్, రవాణా, డ్రయేజీ, కస్టోడియన్ ఛార్జీలు చెల్లించాలని, 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పాత గన్నీ సంచుల ధరను రూ.11గా నిర్ణయించాలని కోరారు.రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ పరిశ్రమలుగా గుర్తించి తక్కువ వోల్టేజీ విద్యుత్ సరఫరా కేటగిరీలో 200 హెచ్‌పీ వరకు విద్యుత్ అందించాలని కోరారు. 2022--23 రబీ టెండర్ ధాన్యానికి న్యాయమైన ధర నిర్ణయించాలని, సీఎంఆర్ ఒప్పందాన్ని మిల్లర్లకు ఆమోదయోగ్యంగా రూపొందించాలని కోరారు. రబీ ధాన్యం అధిక ఉష్ణోగ్రతలో రావడంతో హెడ్‌రైస్ దిగుబడి తగ్గుతోందని పేర్కొన్నారు. మరపట్టే సమయంలో వచ్చే సహజ నష్టాలను కొరతగా పరిగణించకుండా నిబంధనల్లో గుర్తించాలని కోరారు. గతంలో కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ, మైసూరు నిర్వహించిన టెస్ట్ మిల్లింగ్ ఫలితాలను విడుదల చేసి, వాటి ఆధారంగా ఓటీఆర్ నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వ ధాన్యంతో తయారయ్యే ఉడికించిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించేందుకు అవసరమైన నిల్వ స్థలం కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల సందర్భంగా మిల్లర్లతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు తేరాల మారుతి, కార్యదర్శి గౌరిశెట్టి చందు, కోశాధికారి చందుపట్ల నాగరాజు, సభ్యులు గౌరిశెట్టి శ్రీనివాస్, నీరుమల్ల నాగరాజు, బేజుగం శ్రీనివాస్, వనపర్తి ఉదయ్, తరుణ్, వరుణ్, రాములు, శ్రావణ్ ఉన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

- **గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు: రేగా కాంతారావు**

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక కీలక నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు.రేగా కాంతారావు పిలుపు మేరకు ఆళ్లపల్లి మండల కేంద్రంలో గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన నిర్ణయాన్ని స్మరించుకుంటూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం గిరిజన రిజర్వేషన్ల పెంపుతో పాటు పోడు భూములకు పట్టాలు, గిరిజన తండాలు--గూడేలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన గురుకులాలు, విద్యా సౌకర్యాలు, గిరి వికాసం, ట్రైకార్ తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొ న్నారు. గిరిజనుల అభివృద్ధి అంటే కేవలం రిజర్వేషన్లు మాత్రమే కాదు. భూమికి హక్కు, భూమికి నీరు, రైతుకు ఆర్థిక సహాయం, యువతకు ఉపాధి, పిల్లలకు నాణ్యమైన విద్య అందినప్పుడే గిరిజన సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసాం రుక్మిణి, ఆళ్లపల్లి ఉపసర్పంచ్ ఆరిఫ్, మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, రాయపాడు ఉపసర్పంచ్ నాగేష్, మండల నాయకులు పూసం ప్రసాద్,వార్డు సభ్యులు పూసం నాగేష్,



పోయి పూనం రమణ, , గొగ్గేల ప్రశాంత్, కొమరం వెంకట కృష్ణంరాజు, తాళ్లపల్లి ఎల్లగౌడ్, యువజన నాయకులు ఆదమ్, చింటూ,మండల నాయకులు , గ్రామ కమిటీ నాయకులు రఘుపతి, జానకి రావు, తాటి నరసింహారావు, కల్తీ నాగేష్, ప్రభాకర్‌లిజార భాస్కర్, ఊకే లలిత, కుంజా వెంకట్ గోపాల్, గొగ్గేల శ్రీను, కొమరం అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# చెల్లెలి చావుకు ప్రతీకారం: అన్నంత పనీ చేసిన సంతోష్...

- **హరిబాబును తానే చంపానన్న వైష్ణవి సోదరుడు**
- **యూట్యూబర్ వైష్ణవి హత్య కేసు నిందితుడు, ఆమె భర్త హరిబాబు దారుణ హత్య**
- **నిజామాబాద్‌లో నడిరోడ్డుపై కత్తితో నరికి చంపిన దుండగులు**
- **తానే హత్య చేశానంటూ సెల్ఫీ వీడియో విడుదల చేసిన వైష్ణవి సోదరుడు సంతోష్**
- **చెల్లి హత్యకు న్యాయం జరగలేదనే ప్రతీకారంతోనే చంపినట్లు వెల్లడి**
- **ఆరు నెలల వ్యవధిలో రెండు హత్యలతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం**

యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆమె భర్త చిత్తరి హరిబాబు (26)ను తానే చంపానంటూ వైష్ణవి సోదరుడు సంతోష్ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. నిజామాబాద్‌లో గురువారం పట్టపగలు నడిరోడ్డుపై దుండగులు హరిబాబును కిరాతకంగా నరికి చంపారు. ఈ హత్య జరిగిన కొన్ని గంటల్లోనే సంతోష్ ఈ వీడియోను విడుదల చేస్తూ పోలీసులకు



లొంగిపోతున్నట్టు ప్రకటించాడు. వైష్ణవి హత్యకేసులో గత కొంతకాలంగా బెయిల్‌పై బయట ఉన్న హరిబాబు, తన తల్లితో కలిసి నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. రాజరాజేంద్ర చౌరస్తాలో మొక్కజొన్న కంకులు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం, దాహం వేయడంతో పక్కనే ఉన్న చాట్‌బండి వద్దకు నీళ్ల కోసం వెళ్లాడు. అదే సమయంలో కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. ఒక వ్యక్తి కారులో నుంచి దిగి, పదునైన ఆయుధంతో హరిబాబు తలపై విచక్షణారహితంగా నరికాడు. కేవలం 10 సెకన్లలో 9 సార్లు కత్తితో నరికినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. తీవ్ర రక్తస్రావంతో హరిబాబు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

**చెల్లి హత్యకు ప్రతీకారంగానే..**

ఈ ఏడాది మార్చి 16న జగిత్యాల జిల్లా కోరుట్లలో తన భార్య, నాలుగు నెలల గర్భిణి అయిన వైష్ణవి (19)ని హరిబాబు గొంతు నులిమి, కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ కేసులో అరెస్టయిన హరిబాబు, ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయితే, తన చెల్లి హత్య కేసులో ప్రభుత్వం న్యాయం చేయలేకపోయిందని, అందుకే తానే హరిబాబును హత్య చేశానని వైష్ణవి సోదరుడు సంతోష్ వీడియోలో తెలిపాడు. "నా చెల్లిలి హత్య కేసులో ప్రభుత్వం న్యాయం చేయలేకపోయింది. హరిబాబును నేనే చంపా. పోలీసులకు లొంగిపోతున్నా. నాకు శిక్ష పడకుండా ప్రజలు మద్దతు ఇవ్వాలి" అని సంతోష్ ఆ వీడియోలో కోరాడు.

**ప్రేమ, పెళ్లి నుంచి హత్యల వరకు..**

కోరుట్లకు చెందిన హరిబాబు, మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి ప్రభుత్వాసుపత్రిలో స్వీపర్లుగా పనిచేస్తూ ప్రేమించుకున్నారు. 14 నెలల క్రితం పెళ్లి చేసుకుని, వైష్ణవి పుట్టింట్లోనే కాపురం పెట్టారు. ఆమె యూట్యూబ్ రీల్స్ చేస్తూ గుర్తింపు తెచ్చుకుంది. అయితే, కొద్దికాలానికే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో, గర్భిణి అని కూడా చూడకుండా వైష్ణవిని హరిబాబు హత్య చేశాడు. వైష్ణవి తన కుటుంబంలో ఏకైక ఆడపిల్ల కావడంతో పాటు, ఆమెకు సొంత, సమీప బంధువుల కుమారులు కలిపి మొత్తం 13 మంది సోదరులు ఉన్నారు. వారందరికీ ఆమె అంటే ప్రాణం. ఆమె హత్యను జీర్ణించుకోలేకపోయిన సోదరులు, హరిబాబును కఠినంగా శిక్షించాలని, లేదంటే తామే చంపేస్తామని అప్పట్లో ప్రతినబూనారు. అన్నంత పనీ ఇప్పుడు చేయడం కోరుట్లలో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల వ్యవధిలో జరిగిన ఈ రెండు హత్యలు ఇరు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చాయి.

# ముందున్న సవాళ్లు...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికీ రేవంత్‌రెడ్డి గత కేసీఆర్ పాలనపై నెపం నెడుతూ అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని నిందించడం జనానికి నచ్చడం లేదు. రేవంత్ పథకాలన్నీ అరకొరగానే అమలవుతుండగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో సతమతమవుతున్నారు.

సాగునీరు తెలంగాణ రాజకీయాల్లో ఎప్పటికీ కీలక అంశమే. కాళేశ్వరం సమస్యతో పాటు ఎస్ఎల్‌బీసీ, డిండి వంటి పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఎన్నికల నాటికి ఎస్-ఎల్‌బీసీని పూర్తి చేసి నల్గొండకు కృష్ణా జలాలు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అయితే ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం, పనులు ప్రారంభించడం ఒక దశ మాత్రమే. నీరు పొలానికి చేరడం.. ఆయకట్టు సాగులోకి రావడం అసలు కొలమానం. వచ్చే రెండేళ్లలో నీటి ప్రాజెక్టుల పురోగతి రేవంత్ ప్రభుత్వానికి కీలక పరీక్షగా మారనుంది. ఇది సాధ్యమయ్యేనా అనేది చూడాలి.

ఇక నిరుద్యోగం, ఉద్యోగ నియామకాలు కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో ప్రధానాంశాలు. సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రభుత్వం చెబుతోంది. ఇది ఒక ముందడుగు అయినప్పటికీ.. ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయి? నియామక ప్రక్రియ ఎంత వేగంగా సాగుతోంది? ప్రైవేట్ రంగంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి? అన్న ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. ఇక మిగిలిన కాలంలో ప్రభుత్వ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి, ప్రైవేట్ పెట్టుబడులు, ఉద్యోగ సృష్టిపై స్పష్టమైన ఫలితాలు కనిపించాల్సి ఉంది.

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లు వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోంది. రుణమాఫీ ద్వారా లక్షలాది రైతులకు ప్రయోజనం కలిగిందని ప్రభుత్వం చెబుతోంది. అయితే సంక్షేమ వ్యయం మాత్రమే రైతు సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. నీరు, గిట్టుబాటు ధర, మార్కెట్, పంటల వైవిధ్యం, నిల్వ-ప్రాసెసింగ్ సదుపాయాలు బలపడితేనే వ్యవసాయ రంగానికి దీర్ఘకాల భరోసా ఏర్పడుతుంది.

రేవంత్ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ అత్యంత కీలకం. 2024-25లో రెవిన్యూ లోటు నమోదైనప్పటికీ.. 2026-27 బడ్జెట్‌లో రూ.6,858 కోట్ల రెవిన్యూ మిగులును అంచనా వేసింది. మరోవైపు అప్పులు, హామీలు, సంక్షేమ పథకాల వ్యయం, పెండింగ్ బాధ్యతలు రాష్ట్ర ఖజానాపై ఒత్తిడిని కొనసాగిస్తున్నాయి. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే ఆదాయాన్ని పెంచడం, అప్పుల భారాన్ని అదుపులో ఉంచడం రాబోయే రెండేళ్లలో ప్రభుత్వానికి పెద్ద సవాలు.

ఇలా ఎన్నో రకాల సమస్యలు వేధిస్తుండగా ఆ సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో, ప్రజా వ్యతిరేకతను ఎలా చల్లారుస్తారో వచ్చే రెండేళ్ల రేవంత్



పాలనపై ఆధారపడి ఉంది. పకడ్బంధీ ప్రణాళికలతో మరింత కష్టపడితేనే రెండో సారి పాలన చేపట్టే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**అంతర్గత సమస్యలను ఎదుర్కోవాలి...**

వెయ్యి రోజుల పాలనను పథకాలతో మాత్రమే కొలవలేం. కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం కూడా అంతే ముఖ్యం. మంత్రులు, పార్టీ నాయకత్వం, ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం దెబ్బతింటే దాని ప్రభావం పాలనపై పడే అవకాశం ఉంది. ఇటీవలి పరిణామాలు కూడా ఈ అంశాన్ని మరోసారి చర్చలోకి తెచ్చాయి. మిగిలిన రెండేళ్లు సాఫీగా సాగాలంటే ప్రభుత్వంపై నియంత్రణతో పాటు పార్టీలో సమన్వయం కూడా రేవంత్‌కు అవసరం.

# ప్రభుత్వ, అసైన్డ్ భూముల ఆక్రమణ?



- కాజీపేట మండలం శ్యాంపేట శివారులో భాగోతం...
- ప్రభుత్వ భూమి ఆక్రమించి పట్టా భూమిగా మార్చిన ఘనులు
- అధికారుల సహాయ సహకారాలు..?
- బట్టుపల్లి ఎస్సార్ ప్రైమ్ పాఠశాల ఎదురు ఎకరాల కొద్దీ ఆక్రమణలు
- అమ్మకానికి, కొనుగోలుకు అసైన్డ్ భూమి ఎలా సాధ్యం?
- ఆక్రమించిన భూమిలో ప్రహరీ గోడ నిర్మాణాలు
- ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించే అధికారులెక్కడ..?

**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్**

ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. కాజీపేట మండలం శ్యాంపేట శివారులో అసైన్డ్ భూములు ఆక్రమిస్తూ లక్షల్లో కూడగట్టుకుంటున్నారు కొందరు అక్రమార్కులు. బట్టుపల్లి ప్రధాన రహదారిపై కొంత భాగం అసైన్డ్ భూమిగా పాత రికార్డులు చూపెడుతూన్నాయి. అయినప్పటికీ అధికారికంగా పట్టాగా మార్చి కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ భూమిని పట్టగా మార్చినట్టు విశ్వసనీయ సమాచారం. ఓ సర్వే నంబర్‌లో దాదాపు ఎకరం పైచిలుకు భూమిని పట్టాగా మార్చి ఏకంగా ప్రహరీ నిర్మించినట్టు తెలుస్తుంది. రికార్డులు మాత్రం అసైన్డ్ భూమిగా చూపిస్తున్నా, కొన్ని సర్వే నంబర్లూ ప్రస్తుతం పట్టా చేయించి అనుభవిస్తూ కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**ఎక్కడా అసైన్డ్ భూమి.. ఏంటా సర్వే నంబర్..?**
**పూర్తి వివరాలు వచ్చే సంచికలో**

# భారత్ చమురు వేట..

- త్వరలో 'సముద్ర మథనం' షురూ.. ?
- సాగర గర్భంలో దాగిన చమురు కోసం భారీ ఆపరేషన్!



**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** భారత్ ఇంధన భద్రతను బలోపేతం చేసుకునే దిశగా కీలక అడుగు వేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ ఇండియా లిమిటెడ్ వచ్చే మూడేళ్లలో దేశంలోని లోతైన, అత్యంత లోతైన సముద్ర ప్రాంతాల్లో చమురు, సహజ వాయువు కోసం భారీ స్థాయిలో అన్వేషణ చేపట్టనుంది. ఇందుకోసం దాదాపు రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టాలని సంస్థ నిర్ణయించింది. ఈ ప్రణాళికలో సుమారు ఎనిమిది లోతైన సముద్ర అన్వేషణ బావులు తవ్వే అవకాశం ఉందని ప్రబుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే తుది బావుల సంఖ్య సీస్మిక్ డేటా విశ్లేషణ ఆధారంగా నిర్ణయించనున్నారు.

ఆయిల్ ఇండియా ప్రస్తుతం అండమాన్, కృష్ణా-గోదావరి (ఖ+), మహానది, కేరళ-కొంకణ్ సముద్ర అవక్షేప బేసిన్లలో అన్వేషణపై దృష్టి పెట్టింది. కృష్ణా-గోదావరి, మహానది బేసిన్లలో సంస్థ ఇప్పటికే రెండు చొప్పున బ్లాకులను సొంతం చేసుకుంది. దాదాపు 48,000 చదరపు కిలోమీటర్ల లోతైన, అత్యంత లోతైన సముద్ర ప్రాంతంలో 2డీ, 3డీ సీస్మిక్ సర్వేలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఆ డేటాను విశ్లేషించడంతో పాటు పాత సీస్మిక్ డేటాను కూడా రీ-ప్రాసెస్ చేస్తున్నారు. అండమాన్ బేసిన్‌లో ఇప్పటికే సహజ వాయువు ఉనికికి ప్రోత్సాహకరమైన సంకేతాలు లభించాయి. శ్రీ విజయపురం-2లో గ్యాస్ ఉనికిని గుర్తించగా, శ్రీ విజయపురం-3లో గ్యాస్ డిస్కవరీ నమోదైందని ఆయిల్ ఇండియా వెల్లడించింది. దీంతో ఈ ప్రాంతంలో మరింత లోతైన అన్వేషణకు ప్రాధాన్యం పెరిగింది.

**'సముద్ర మంథన్'తో కేంద్రం అండ**

లోతైన సముద్రంలో చమురు, గ్యాస్ అన్వేషణ ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 'సముద్ర మంథన్--నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ స్కీమ్'కు రూ. 84,084 కోట్ల కేటాయింపుతో ఆమోదం తెలిపింది. ఈ పథకం 2030-31 వరకు అమల్లో ఉంటుంది. లోతైన సముద్ర అన్వేషణ బావుల తవ్వకానికి ప్రభుత్వం అర్హత కలిగిన వ్యయంలో 50 శాతం వరకు లేదా ఒక్కో బావికి రూ. 675 కోట్లు -- ఏది తక్కువైతే అది అందించనుంది. పథకంలో 60 డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ బావుల తవ్వకానికి రూ. 43,200 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా 2030-31 నాటికి దేశీయ చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచడం, కొత్త హైడ్రోకార్బన్ నిల్వలను గుర్తించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అన్వేషణ విజయవంతమైతే దేశ హైడ్రోకార్బన్ వనరుల నిల్వలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని కేంద్రం చెబుతోంది.

# సామాన్యుడికి ఉల్లి ఘాటు...

- సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి..
- పలుచోట్ల కిలో ఏకంగా 70రూపాయలు!

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు అన్నట్టు ఉంది ప్రస్తుత పరిస్థితి. నిత్యం ఇంట్లో అవసరం అయిన ఉల్లిపాయలు కంట నీరు తెప్పిస్తున్నాయి. వంటగదిలో రోజువారీ వంటకాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉల్లిపాయల ధరలు ప్రస్తుతం ఒక్కసారిగా భగ్గుమంటు న్నాయి. ఉల్లిపాయను కూరలో వెయ్యాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. సరఫరాలో ఏర్పడిన తీవ్ర అంతరాయాలు మరియు డిమాండ్‌కు తగినట్లుగా నిల్వలు అందుబాటులో లేకపోవడంతో మార్కెట్లో ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయాయి.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని వివిధ రిటైల్ మార్కెట్లు మరియు కూరగాయల దుకాణాల్లో మంచి నాణ్యత గల ఉల్లిపాయల ధర కిలో ఏకంగా రూ.70 నుంచి రూ.80 వరకు పలుకుతోంది. గతంలో రూ.100కు ఐదు కిలోలు లభించిన పరిస్థితుల నుంచి,ఇప్పుడు కేవలం ఒక్క కిలో కొనాలన్నా రూ.70 పైగా వెచ్చించాల్సి వస్తుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉల్లిపాయలను కొనుగోలు చేయటానికి ఇబ్బంది పడుతున్నారు.

ఉల్లి సాగుచేసే ప్రాంతాల నుంచి మార్కెట్లకు సరుకు రాక తగ్గడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు, రవాణా సమస్యల కారణంగా సరఫరా గొలుసు దెబ్బతినడంతో డిమాండ్ కు తగ్గ సరుకు అందటం లేదు. ఫలితంగా హోల్‌సేల్ మార్కెట్లలోనే ధరలు ఊపందుకున్నాయి. దీని ప్రభావం నేరుగా రిటైల్ మార్కెట్లపై పడటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉల్లి ఘాటు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదని వ్యాపార వర్గాలు కూడా చెప్తున్నాయి. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాలు ఉల్లిపాయల ధరల నియంత్రణకు కృషి చెయ్యాలని కూడా ప్రజల నుండి డిమాండ్ వినిపిస్తుంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో పాటు, కూరగాయల ధరలు కూడా పెరిగాయి.







# దానంపై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)

స్థానానికి పోటీచేయడం ఈ కేసులో అత్యంత కీలక ఆధారమని తమ వాదనల్లో స్పష్టం చేసారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపును నిర్ధారించేందుకు అసెంబ్లీ లోపల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్న స్పీకర్ వైఖరిని పిటిషనర్లు వ్యతిరేకించారు. మరో పార్టీ తరఫున పోటీచేయడం ద్వారా అసలు పార్టీ పట్ల తన రాజకీయ అనుబంధాన్ని వదులుకు న్నట్టు స్పష్టమవుతున్నప్పుడు వేరే ఆధారాల కోసం చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్పీకర్ నిర్ణయం న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటుందని, స్పీకర్ అధికారాలు అపరిమిత మైనవి కావని వాదించారు. పిటిషనర్ల వాదనలతో దానం నాగేందర్ న్యాయవాది వ్యతిరేకించారు.

ఆయన బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని తీసుకున్నట్టు ఎకడా ప్రకటించలేదని తెలిపారు. దానం ఇప్పటికీ అసెంబ్లీ రికార్డుల్లో బీఆర్ఎస్ సభ్యుడిగానే ఉన్నారని చెప్పారు. దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసినంత మాత్రాన అసెంబ్లీ సభ్యత్వం కోల్పోయినట్టు భావించరాదని వాదించారు. వాదనలు విన్న తరువాత ధర్మాసనం దానం నాగేందర్ పై అనర్హత వేటు వేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో.. ఖైరతాబాద్ కు ఉప ఎన్నిక జరగనుంది.

# 22-ఏ భూములపై హైలెవల్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడానికి అధికారం ఉంటుంది. దీని ఆధారంగా రిజిస్ట్రేషన్ శాఖ ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ లిస్ట్ ను నిర్వహిస్తుంది. అయితే సాధారణంగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ శాఖకు చెందిన, లేదా వక్ఫ్ ఆస్తులు, కోర్టు వివాదాల్లో ఉన్న ఆస్తులు ఈ జాబితాలో ఉంటాయి.

ఈ జాబితాలో ఉన్న సర్వే నంబర్లకు సంబంధించిన భూముల అమ్మకాలు, కొనుగోళ్ళు సాధ్యం కావు. రికార్డుల డిజిటలైజేషన్ మరియు పాత డేటా నమోదులో జరిగిన కొన్ని సాంకేతిక లోపాల వల్ల చట్టబద్ధమైన ప్రైవేట్ ఆస్తులు కూడా పొరపాటున ఈ నిషేధిత జాబితాలోకి చేరిపోయాయి. ఒకే సర్వే నంబర్‌లో కొంత ప్రభుత్వ భూమి ఉండి, మిగతాది ప్రైవేట్ వ్యక్తులదైనా సరే.. మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో ట్యాగ్ చేయడంతో అసలు యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ భూములను అమ్ముకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక యజమానులు సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పష్టతనిచ్చారు.

బాధితుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, దరఖాస్తులను పరిశీలించి సత్వర పరిష్కారం అందించేందుకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో కూడిన హై-లెవల్ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ రాబోయే 30 రోజుల్లోగా అర్హులైన భూ యజమానుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించనుంది. అవసరమైతే చట్ట సవరణలు చేసి, జిల్లాల వారీగా అడ్డంకులను తొలగించి ప్రజలకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం ప్రణాళిక చేయనుంది.

# మంటగలిసిన మానవత్వం...



(మొదటి పేజీ తరువాయి)

బయటపడింది. మృతదేహం తీవ్రంగా కుళ్ళిపోవడం వల్ల అది స్త్రీయా లేక పురుషుడా? అనేది కూడా ప్రారంభంలో గుర్తించలేకపోయారని పోలీసులు తెలిపారు. బాధిత బాలికకు, నిందితులకు ముందే పరిచయం ఉందని, నేరం జరిగిన సమయంలో వారంతా ఒక టెంపోలో కలిసి ప్రయాణిస్తున్నారని పోలీసులు వివరించారు. టెంపోలో ప్రయాణిస్తున్న సమయంలో వారంతా కలిసి మద్యం సేవించారని, ఆ తర్వాత బాలికపై లైంగిక దాడికి పాల్పడి, కత్తులతో పొడిచి హత్య చేసి మృతదేహాన్ని అక్కడ పారేశారని ఆరోపణలు ఉన్నాయి.

వాయువ్య ఢిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలోని కుషక్ రోడ్డులో ఉన్న జైపాల్ రాణా పొలం వద్ద సెప్టెంబర్ 13న తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న బాలిక మృతదేహం లభ్యమైంది. వీధి కుక్కలు మృతదేహ భాగాలను తినేయగా, ఆమె చేతుల్లో ఒకటి మృతదేహం నుంచి వేరుపడి పడి ఉందని పోలీసులు తెలిపారు.

ఈ విషయమై బాలిక కుటుంబ సభ్యులు ఎలాంటి మిస్సింగ్ ఫిర్యాదు చేయలేదు. ఆ బాలిక తరచుగా ఇంటి నుంచి బయటకు వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వస్తుంటుందని, అందుకే ఫిర్యాదు చేయలేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.

సెప్టెంబర్ 15-16 మధ్యరాత్రి రాత్రంతా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, ఆ అనుమానాస్పద టెంపోను గుర్తించారు. దాని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ నేరంతో సంబంధం ఉన్న ముగ్గురు మైనర్లతో సహా మొత్తం నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన నిందితుల్లోని ఓ యువకుడ్ని ఖడ్డా కాలనీకి చెందిన శివం అలియాస్ సుదామా అలియాస్ చూచూగా పోలీసులు గుర్తించగా.. మిగిలిన ముగ్గురు మైనర్ల వయస్సు 16- 17 ఏళ్ల మధ్య ఉంది.



# రేవంత్.. మా ఆస్తులన్నీ తీసుకో

**కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్**

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆస్తుల ఆరోపణల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి ఏకంగా రూ. లక్ష కోట్ల ఆస్తులు ఉన్నాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా చేస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వినూత్న రీతిలో ఎదురుదాడికి దిగారు. ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరైన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, సీఎం ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ నేరుగా ఒక బహిరంగ సవాల్ విసిరారు.

రూ. 99 వేల కోట్లతో హామీలు నెరవేర్చుకోండి!

"మా కుటుంబానికి రూ. లక్ష కోట్ల ఆస్తులు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్తున్నారు. నేను ఆయనకో మంచి ఆఫర్ ఇస్తున్నా.. రూ. లక్ష కోట్లు వద్దు, కేవలం రూ. 1,000 కోట్లు మాకు ఇచ్చి మా కుటుంబ ఆస్తులన్నింటినీ ఆయనే సొంతం చేసుకోవచ్చు. ఆ తర్వాత మిగిలే రూ. 99 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు నెలకు రూ. 2,500 మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలను నెరవేర్చుకోవచ్చు" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం.. ఆ వైఫల్యాల నుంచి జనం దృష్టి మళ్లించేందుకే తమ కుటుంబంపై అసత్య ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు.

## జిల్లా స్థాయికి శ్రీ నారాయణ విద్యార్థుల ఎంపిక



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. సెప్టెంబర్ 18న నిర్వహించిన అండర్-14, అండర్-17 ఖోఖో, కబడ్డీ విభాగాల్లో పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులు ఈ ఘనత సాధించడంలో విశేష కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు కార్తీక్, రాజేందర్‌లను పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి, కరస్పాండెంట్ పోతుగంటి శశిధరచారి అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోతుగంటి సప్నా చారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో జన్మదిన వేడుకలు



**చిట్యాల, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 లో టీచర్ చింతల సంధ్యారాణి అంగన్వాడి పిల్లలకు శుక్రవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాంనగర్ కాలనీకి చెందిన శీలపాక నాగరాజు వనిత దంపతుల చిన్న కుమారుడు విశ్వాస్ మిత్ర మూడవ జన్మదినం సందర్భంగా టీచర్ సంధ్యారాణి కేక్ స్వీట్స్ తెప్పించి కేక్ కట్ చేపించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలకి రుచికరమైన సుచికరమైన పౌష్టికాహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట పాటలతో విద్య నేర్పిస్తూ మంచి నడవడిక క్రమశిక్షణ నేర్పించడం జరుగుతుందని బాలింతలకి మంచి పౌష్టికాహారం పాలు గుడ్లు పప్పులు అందివ్వడం జరుగుతుందన్నారు. పుట్టబోయే పిల్లలు మంచి ఆయురారోగ్యాలతో జన్మించాలని అంగన్వాడి సెంటర్ల ద్వారా వీటన్నింటిని అందించడం జరుగుతుందని సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ కనకం సుజాత ఆయా ఆరేపల్లి లావణ్య దాసరపు శ్రీజ కండె రమ చిన్నపిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దరఖాస్తుల ఎంక్వయిరీ



**శాయంపేట, సెప్టెంబర్ 18,(పీపుల్స్ డైరీ) :** గత నెలలో కొత్త పింఛన్ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం తీపి కబురు అందించిన విషయం తెలిసిందే. అందులో వితంతువు, ఒంటరి మహిళలు వంటి ప్రధానమైన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీంతో కొత్త పింఛన్దారులు తమ దరఖాస్తులను గ్రామాల వారీగా అధికారులకు సమర్పించారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో అధికారులు పొందు పరచడం జరిగింది. ఆన్లైన్ ప్రక్రియ 16వ తేదీ ముగియడంతో వచ్చిన దరఖాస్తుల వివరాల ప్రకారం అధికారులు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి విచారణ చేపడుతున్నారు. ఈ విచారణ అనంతరం నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వను న్నట్లు ప్రత్యేక అధికారి కవిత ,ఎంపీడీవో ఫణి చంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక కార్యదర్శి రాజారామ్, గ్రామపంచాయతీ సిబ్బంది కర్ణాకర్ పాల్గొన్నారు.

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య ఆధ్వర్యంలో. చిట్యాల నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వై. సతీష్ ను మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ప్రెస్ క్లబ్ సభ్యులు సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ. గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు అక్షర రూపం దాల్చి పత్రికల ద్వారా అధికారులకు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించడంలో సేవలు అందిస్తున్న విలేకరుల పాత్ర కీలకమైనదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులతో మండలంలో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్కూరి ఐలయ్య, రాళ్ల బండి శ్రీనివాస్, క్యాతరాజు రజనీకాంత్, నాసాని విద్యాసాగర్, నిమ్మల భద్రయ్య, చింతకింది రమేష్, ఉప్పుల రవి కిరణ్, చర్లపల్లి వెంకటేశ్వర్లు, మహేష్, రమేష్, తిరుపతి, బండారి రమేష్, హరీష్, మనోజ్, పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ఏన్కూరు సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) : ఏన్కూరు మండలం బురద రాఘవాపురం గ్రామంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు .మండలంలో సుమారు 3400 మందికి అధికారులు నోటీసులు ఇచ్చారు. డబల్ ఓట్లు ఉన్నవారికి ,పేర్లలో తేడాలు ఉన్నవారికి నోటీసులు అందజేశారు .నోటీసులు అందుకున్న వారు తగిన ఆధారాలను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. గ్రామాలలో జరుగుతున్న ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించి వారితో మాట్లాడారు .ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. నోటీసులు అందుకున్న వారి నుంచి తగిన ఆధారాలు సేకరించాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు.




# అంబేద్కర్‌ను అవమానించే దుష్ప్రచారాన్ని ఖండించాలి

**స్వేరో నెట్‌వర్క్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టాలి: మచ్చ నర్సయ్య**

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ, ఆయనను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ సాగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాలని స్వేరో నెట్‌వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మచ్చ నర్సయ్య పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా పీపీఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తున్న పంది ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా వివిధ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విగ్రహాలకు పాలాభిషేకం చేసి నివాళులర్పించడంతో పాటు, అంబేద్కర్‌ను అవమానించే చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ విగ్రహాలు, చిత్రాలు, రాజ్యాంగ ప్రతులను అవమానించే ఘటనలను అరికట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీపీఎల్ జిల్లా ఇన్‌చార్జి రాందాస్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదూరి ప్రసాద్, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకు ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

# పెద్దలను వదిలి పేదలకు నోటీసులా..?

- శ్రీనివాస్ నగర్ లో పేదలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి
- కాలుష్య కారక టింబర్ మిల్లులను తరలించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన పెద్దలను వదిలి పేదలకు నోటీసులు ఇవ్వడం ఏమిటని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. ఎన్నెస్పీ కాలువలను ఆక్రమించుకున్న అధికార పార్టీ నాయకుల వైపు కనీసం కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం పేదలను మాత్రం అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. శ్రీనివాస్ నగర్ పేదల ఇండ్లకు తొలగింపు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిపిఐ నాయకులు శ్రీనివాస్ నగర్లో పర్యటించారు. పేదల ఇండ్లకు వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... 50 ఏళ్లుగా ఈ ప్రాంతంలో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని గత ప్రభుత్వం జీవో నెం.58 క్రింద క్రమబద్ధీకరించిందని ఆయన తెలిపారు. కోట్లకు పడగలెత్తిన టింబర్ డిపో యజమానులకు అనుకూలంగా అధికారులు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు ఉన్నత న్యాయస్థానాలకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తారా అని సురేష్ అధికారులను ప్రశ్నించారు. పేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పేదల ఇండ్లను తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అదే పెద్దలు అక్రమించుకుంటే అధికారులు నివేదికలు ఇచ్చినా న్యాయస్థానాలు తీర్పునిచ్చినా ఆ వైపు కన్నెత్తి చూడరని ఆయన తెలిపారు. రోటరీ నగర్ ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు లక్షలాది రూపాయల విలువైన స్థలాలను అక్రమిస్తే ఈ అధికారులు ఎందుకు స్పందించ లేదని పేదలకు ఒక న్యాయం పెద్దలకు మరో న్యాయమని ఆయన నిలదీశారు. పేదల ఇండ్లను తొలగిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. త్రీటౌన్ ప్రాంతానికి కాలుష్యాన్ని కలిగిస్తున్న టింబర్ డిపోలను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని దీనిపై అధికారులు తక్షణం స్పందించాలని సురేష్ డిమాండ్ చేశారు. టింబర్ డిపోలను తొలగించకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, నాయకులు సైదా, కుమార్ పాల్గొన్నారు.

# 27న చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ

**అధ్యక్షులు జన్నె యుగేందర్**

చిట్యాల, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో హలో కళాకారుడా చలో యాదగిరిగుట్ట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న యాదగిరిగుట్టలో 9వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం హక్కుల కోసం ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిరంతరం పోరాడుతోందన్నారు.

ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుగేందర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాత్రేవుల కుమార్ గౌరవ అధ్యక్షులు సాధ మల్లయ్య ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్ కోశాధికారి కంచర్ల కుమారస్వామి ఉపాధ్యక్షులు సంఘ రాజేందర్ జాలిగపు కృష్ణయ్య కార్యదర్శులు బయగాని గణపతి



వేముల శీను గౌరవ సలహాదారులు చెక్క నర్సయ్య ఉద్యమకారుల నాయకులు బొట్ల రవి గొర్రె సతీష్ శ్రీరామ్ సదయ్య భోగం నర్సయ్య బానోతు రాజు నాయక్ రాయిని శ్రీకాంత్ దేవరకొండ సత్యనారాయణ ధారావత్ రాజు నాయక్ ఉప్పుల కిరణ్ బండారి శ్రీను పరమేశ్వర్ బండి శీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త ఊడుగుల సత్యనారాయణ గౌడ్ మృతి

***నివాళులు అర్పించిన పులి దేవేందర్ ముదిరాజ్***

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ): చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన విద్యావేత్త, రాజకీయవేత్త, సమాజ సేవకులు ఊడుగుల సత్యనారాయణ గౌడ్ అనారోగ్య రీత్యా పరమపదించారు. విషయం తెలుసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ శుక్రవారం ఊడుగుల సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఉప్పరపల్లి గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసిన ఊడుగుల కొమ్మాలు పెద్ద కుమారుడే సత్యనారాయణ గౌడ్ అని తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏడెడ్, అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులుగా, గోపా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ ఫౌండర్ మెంబర్‌గా ఎన్నో సేవలు అందించారు. గత 10 సం క్రితం జరిగిన ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్యేగా నిలిచారు. సత్యనారాయణ గౌడ్ మృతి తీరని లోటు అని గ్రామస్తులు బంధువులు, తోటి స్నేహితులు నివాళులర్పించారనీ పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**కరకగూడెం, సెప్టెంబర్ 18, (పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలంలోని ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువులపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆమె సూచించారు.

## దోమల నిర్మూలనకు కృషి చేయండి

**జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నవత ఆధ్వర్యంలో. మొట్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా. దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు. మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పి ఓ ఎన్ సి వి బిడిసిపి,డాక్టర్ సందీప్ గ్రామంలో పరిశీలించారు. గ్రామంలో నమోదైన డెంగ్యూ కేసు ఇంటిని ప్రత్యేకంగా సందర్శించి, బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో పాటు పరిసరాలను తనిఖీ చేశారు. కేసు నమోదైన ఇంటి చుట్టుపక్కల సుమారు 60 ఇళ్ల పరిధిలో పైరిత్రం పిచికారీ, ఏ ఎల్ ఓ వినియోగం, లార్వా నియంత్రణ చర్యలు చేపట్టారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వర బాధితులకు పరీక్షలు అవసరమైన చికిత్స,జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన రక్త నమూనాలను సేకరించి డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే తగిన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కుటుంబం నీటి నిల్వలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు.డెంగ్యూ, మలేరియా నియంత్రణ కోసం గ్రామస్థాయిలో జ్వర సర్వేలు, రక్త నమూనాల సేకరణ, పరీక్షలు, ఏ ఎల్ ఓ లార్వా నియంత్రణ , ఇతర దోమల నివారణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ యాస్మిని, సి హెచ్ ఒ రాజేంద్రప్రసాద్ . సూపర్వైజర్ సునీత ఏ ఎం ఒ సుధాకర్, ఎస్ యు ఒ రమేష్, హెల్త్ అసిస్టెంట్లు పరమేశ్వర్, గోపి, సతీష్, బిక్షపతి, ఏ ఎన్ ఎం లు పర్వీన్, భాను, సులోచన, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

- హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మం ను తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ఖమ్మం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లోని ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్‌తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స, వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్‌డలెప్రసి) డాక్టర్ ఎల్.ప్రవీణ, ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్పా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులున్నారు.

# టి ఎల్ పేటలో కోతులు పరుగో పరుగు



**ఏన్కూరు సెప్టెంబర్ 18 పీపుల్స్ డైరీ :** గ్రామాలలో కోతుల బెడదతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కోతుల బెడద నివారణకు గ్రామపంచాయతీ పాలకులు రైతులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామపంచాయతీలో కోతుల బెడద ఎక్కువగా ఉంది .వీటి మూలంగా పాఠశాల పిల్లలు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కోతులు గ్రామస్తులపై దాడి చేయడం ఇళ్లలో వస్తువులను ఎత్తుకెళ్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్, ఉప సర్పంచ్ నామ వెంకయ్య కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టారు. తమ పంచాయతీ సిబ్బందిలో ఇద్దరిని చింపాంజీ వేషాలలో గ్రామంతో పాటు ఇందిరానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలలో శుక్రవారం తిప్పారు. చింపాంజీ వేషాలను చూసి భయపడిన కోతులు పరుగులు తీశాయి. చాలా వరకు కోతులు ఊరి బయటకు వెళ్ళిపోయాయి. పూర్తిస్థాయిలో నివారణ జరగనప్పటికీ వీరు చేపట్టిన ఈ కార్యక్రమంతో గ్రామస్తులు కొంతమేర ఉపశమనం పొందారు. తరచూ ఈ విధంగా చేయడం వల్ల కోతులు బెడద చాలా వరకు తగ్గుతుందని సర్పంచ్ ప్రవీణ్ తెలిపారు. గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

# పెనుగొండలో ఘనంగా 70 వ నెల్లికుదుర్ జోనల్ క్రీడలు ప్రారంభం





కేసముద్రం సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరి ) ఆకుపచ్చని మైదానం.. ఆకాశమంత ఉత్సాహం.. గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న బుజ్జి పాదాలు! పెనుగొండ ఉన్నత పాఠశాల ప్రాంగణం నేడు మినీ ఒలింపిక్స్‌ను తలపించింది. విద్యార్థుల్లోని దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు 70వ ఎస్జిఎఫ్ఐ నెల్లికుదురు జోనల్ స్థాయి క్రీడోత్సవం అత్యంత వైభవంగా తెరలేచింది. స్థానిక సర్పంచ్ శ్రీమతి కంకల లక్ష్మీ కొమురయ్య, మహబూబాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ఐ క్రీడల కార్యదర్శి వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ఈ ఆటల పండుగను అధికారికంగా ప్రారంభించారు.

**క్రమశిక్షణతో కూడిన పరుగు..**

**కేసముద్రం ఎంఈఓ అధ్యక్షత!.**

ఈ ప్రతిష్టాత్మక క్రీడా వేడుకకు కేసముద్రం మండల విద్యాధికారి మరియు క్రీడల చైర్మన్ కాలేరు యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కార్యదర్శి దామల్ల విజయ్ చందర్ వార్షిక నివేదికను సమర్పిస్తూ.. నెల్లికుదురు జోనల్ పరిధిలోని నలుమూలల నుండి దాదాపు 500 మంది క్రీడాకారులు, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. మైదానంలో పిల్లలు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ, గెలుపు కోసం వారు పడుతున్న తపన చదువరులను, వీక్షకులను ఎంతగానో కట్టిపడేస్తోంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ కంకల లక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ...క్రీడలు పిల్లల శారీరక దారుఢ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, స్నేహభావ పెంపుదలకు ఎంతో తోడ్పడతాయి. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి మా పెనుగొండ గ్రామం ఆతిథ్యమివ్వడం మాకెంతో గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఊరికి వచ్చిన 500 మంది చిన్నారులను పెనుగొండ గ్రామ పెద్దలు కన్నబిడ్డల్లా ఆదరించారు. క్రీడాకారులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి లోటు రాకుండా గ్రామ పెద్దల ఉదారత్వంతో ఉచిత భోజన వసతిని అద్భుతంగా కల్పించారు. ఆటల పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచే బాలలకు వేం ట్రస్ట్ సౌజన్యంతో ప్రత్యేక బహుమతులను అందజేయనున్నారు. ఈ మహా క్రీడోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కంకల తిరుపతి, మాధవ పెద్ది ఉపేందర్ రెడ్డి, నలమాస శంకర్ లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుల బృందం (డాక్టర్ కొమ్ము రాజేందర్, ప్రవీణ్, ప్రణయ్, రవికుమార్, లలిత, పద్మ, స్రవంతి, మహంకాళి వెంకటేశ్వర్లు, చాంప్లా నాయక్, నాగిరెడ్డి, శంకర్ నాయక్, కొమురయ్య, మధుకర్) మరియు పెనుగొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు.

# 4 వే సెగ్రిగేషన్‌పై విద్యార్థులకు అవగాహన



**చిట్యాల, సెప్టెంబర్18 (పీపుల్స్ డైరీ) :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కాలేజ్ (గర్ల్స్)లో విద్యార్థులకు 4 వే సెగ్రిగేషన్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగుతున్న కార్యక్రమంలో భాగంగా గ్రీన్ బ్లూ రెడ్ బ్లాక్ బిన్ల వినియోగం తడి పొడి ప్రమాదకర ఇతర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానంపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయబోమని వ్యర్థాలను వేర్వేరుగా సేకరిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

తమ ఇళ్లలో పాఠశాలలో పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. చెత్తను మూలస్థాయిలోనే వేరు చేయడం ద్వారా వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతి వార్డు మెంబర్ తౌటం నవీన్ పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబం భూకబ్జాలకు పాల్పడ్డారు



- భూ కబ్జాదారులను ప్రజల ముందు నిలబెడతాం
- కాంగ్రెస్ ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు
- విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** కెసిఆర్ ప్రభుత్వం భూ కబ్జాలకు పాల్పడి ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు, శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్సే భూకబ్జాలకు పాల్పడుతుందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని నిజాలను నిగ్గు తేల్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా భూ కబ్జాదారుల లెక్కలు తెలుస్తానని అన్నారని గుర్తు చేశారు, కేసీఆర్ కుటుంబం అధికారములో ఉన్నప్పుడు ఎన్నో భూములను కొల్లగొట్టారని అన్నారు. 2004 సంవత్సరంలో కెసిఆర్ ఎంపీ అభ్యర్థిగా ఉన్నప్పుడు వ్యవసాయ భూములు లేవని ఎన్నికల్లో పేర్కొన్నారని ఇప్పుడు ఇన్ని వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కెసిఆర్ కుమారుడు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్, కవిత ప్రభుత్వ భూములను వేల ఎకరాలను ఆక్రమించారని దుయ్యబట్టారు. భూ సమస్యలను పరిష్కరిస్తామని 22ఏలో నిలిచింది జాబితాలో ఉన్న భూ సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై టిఆర్ఎస్ బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం ధనార్జన ధ్యేయంగా లక్షల ఎకరాలు కొల్లగొట్టారని సీలింగ్ ఫ్యాక్టు లేకుండా విలేకరాలను పెద్ద చేశారని విమర్శించారు, వందల ఎకరాలు ఆక్రమించారని అన్నారు, అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని పేర్కొనడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, ఏఐసిసి సేవాదల్ కో- ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహీద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, ఖాజా మురళి, లాల్ సింగ్ తదితర నాయకులున్నారు.



# ఇల్లందును కరువు మండలంగా ప్రకటించాలి

**సీతారామ ప్రాజెక్టుతో సాగు, తాగునీరు అందించాలి**

**ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన**



ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) : ఇల్లందు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. బోయితండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఇల్లందు మండల కార్యదర్శి మూడ్ మాలు, మండల అధ్యక్షుడు పూనెం కోటన్న మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాభావ పరిస్థితులతో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని పేర్కొన్నారు. వ్యవసాయరంగానికి 24 గంటలపాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేకపోవడంతో పాటు విద్యుత్ సమస్యల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఇల్లందు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు తగిన పరిహారం అందించాలని, ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి రోజుకు రూ.700 కూలి చెల్లించాలని కోరారు. ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి రోళ్లపాడు సమీపంలో రిజర్వాయర్ ఏర్పాటు చేయడం ద్వారా ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి మండలాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు. కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా వంటి ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులను కలుపుకుని ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో చిన్నస్వామి, ధర్మన్న, భాస్కర్, రాజు, తోడేటి నాగేశ్వరరావు, రాసుద్దీన్, జోగా కృష్ణ, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది ఎకరాల భూములు 22ఏ జాబితాలో ఎందుకు పెట్టారు

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి**



**ఖమ్మం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు మల్లెంపాటి అప్పారావు మాట్లాడుతూ... ప్రజలకు సంబంధించిన లక్షలాది ఎకరాల భూములు 22ఏ జాబితాలో ఎందుకు పెట్టారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పకుండా డొంక తిరుగుడుగా కేసీఆర్ కుటుంబ ఆస్తుల గురించి చర్చలేపి తప్పించుకోవడాన్ని తెలుగుదేశంపార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తుల మీద ఆరోపణలు చేస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తప్పించుకు తిరుగుతుందని ఈ రెండు పార్టీలు వారివారి ప్రభుత్వ హయాంలో 22ఏ జాబితాను అడ్డం పెట్టి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని వారి అక్రమ సంపాదనలు బయటికి రాకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరి మీద మరొకరు డమ్మీ పోరాటం చేస్తున్నారని ఈ డమ్మీ చర్చలు ఒకరి భూముల వద్దకు మరొకరు పోవడం కాకుండా ప్రభుత్వ అధికారులతో కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఎందుకు వేయడం లేదు ఈ విధముగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పీడిస్తుంటే, ప్రజల పక్షాన నిలబడి నిషేధిత జాబితాలోని భూములు విడుదల చేయాలని పోరాటం చేయకుండా బిజెపి పార్టీ చోద్యం చూస్తోందని అన్నారు, ఈ విధముగా రైతుల భూముల విషయంలో కాకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న డైవర్షన్ రాజకీయాలను మానుకుని నిషేధిత జాబితాలో అక్రమంగా చేర్చబడిన రైతుల భూములు విడుదల చేయాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, సింగల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కర్నాటి అశ్వని కుమార్, రాయల కోటేశ్వర్రావు, కామినేని శ్రీనివాస రావు, పెమ్మసాని హరీష్, పరిటాల నాగార్జున, మల్లెంపాటి లహరిన్, వల్లోజి రాము తదితరులున్నారు.

# గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**చిట్యాల, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మండల కేంద్రంలోని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ వ్యాపార కార్యకలాపాలు చక్కగా జరగాలని కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని గణపతి దేవుడిని వేడుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి అన్న ప్రసాదం అందించినట్టు సంఘం అధ్యక్షుడు గుర్రపు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి చిలగాని నాగరాజు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్ ప్రధాన కార్యదర్శి బుర్ర సురేష్ కోశాధికారి మైదం శ్రీకాంత్ కమిటీ సభ్యులు క్యాతం రమేష్ చింతకింది దశరథం చింతల రాజేందర్ కేంసారపు ప్రభాకర్ క్యాతరాజు మల్లేష్ వీణవంక శ్రీదేవి చిలుముల రాజేందర్ మాడిశెట్టి తిరుపతి వల్లాల ప్రవీణ్ ఉయ్యాల రమేష్ గౌడ్ సరిగొమ్ముల రాజేందర్ తాటిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మట్టెవాడ, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద శుక్రవారం వరంగల్ ఉర్సు మట్వాడలోని సి.కె.ఎం అనుబంధ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లోని మిషనరీస్ ఎలా ఉన్నాయి ఆసుపత్రి స్లాబ్, ఇతర పరిసరాలతో పాటు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న ఏర్పాట్లు, ఆసుపత్రి పనితీరును సమీక్షించారు.

ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న జిల్లా ఔషద గిడ్డంగి నిర్వహణ అస్తవ్యస్తంగా అమర్చిన తీరుకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమ పద్ధతిన ఆర్డర్ వైజ్ గా ఉండేలా చూడాల్సిన లాబ్ ఆపరేటర్ ను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ కె.సత్యజిత్ రే ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి కలెక్టర్‌కు వివరించారు.

## 27 న జరిగే భారీ సభను విజయవంతం చేయాలి



**చిట్యాల, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27వ తేదీన డీ కన్వెన్షన్ హంటర్ రోడ్డు హన్మకొండ లో మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా బహిరంగ పంచాయతీ భారీ సభను విజయవంతం చేయాలని ప్రజలను మేధావి వర్గాలను విద్యార్థులను సామాజిక వేత్తలను వివిధ కుల సంఘాల నాయకులను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను మహిళలను యువతను సభకు ఆహ్వానిస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ మాజీ చీఫ్ జస్టిస్ ఆఫ్ హైకోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ జర్నలిస్ట్ తెలంగాణ విఠల్ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ తదితరులు వస్తున్నారని పేర్కొనడం జరిగింది.

ఈ ప్రెస్ మీట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయిబాబా ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మేకల సుమన్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ జిల్లా కోకన్వీనర్ జోగుల సమ్మన్న మాజీ జెడ్పిటిసి భీమనాధుని సత్యనారాయణ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్ మాదిగ జాగృతి సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు పుల్ల అశోక్ శీలపాక హరీష్ మట్టెవాడ కుమార్ గుండ్ల ఓంకార్ శనిగరపు సంపత్ బచ్చల చిరంజీవి మిట్టపల్లి కుమారస్వామి బండారి దశరథం కొమ్ముల కిరణ్ పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో ఘనంగా మహా అన్నప్రసాదం



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో శ్రీ వినాయక శ్రీనివాస వర్ధక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్, గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్ఐ అశోక్ హాజరై మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయకుడి దర్శనం అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక శ్రీనివాస వర్ధక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రమేష్, గౌరవ అధ్యక్షులు పుట్టపాక కిరణ్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వీరాచారి, సంతోష్, కాళేశ్వర ముక్తీశ్వర దేవాలయం డైరెక్టర్ అడ్డూరి శ్రీధర్ రావు, కొత్త వెంకన్నతో పాటు వర్ధక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ క్రీడకు వరంగల్ ను అడ్డగా తీర్చిదిద్దాం

**హనుమకొండ (పీపుల్స్ డైరీ) :** సాఫ్ట్ బాల్ క్రీడకు.. ఓరుగల్లును అడ్డాగా తీర్చిదిద్దామని తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ పిల్లి సాంబశివరావు తెలిపారు. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు అభినందన కార్యక్రమంను హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, జాయింట్ సెక్రెటరీ సుమలత ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని కొనియాడారు. ఇలా అంతర్జాతీయంగా, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణించేలా శిక్షణ ఇస్తున్న కోచ్ పోలేపాక వినయ్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. క్రీడలతో పాటు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు దేశంలో.. రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని స్పష్టం చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పాఠశాల స్థాయిలోనే క్రీడలపై మక్కువ పెంచేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సెక్రటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ.. సాఫ్ట్బాల్ క్రీడలో ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్డగా మారడానికి అన్ని విధాల అండగా నిలుస్తూ.. క్రీడాకారులకు సహకరిస్తూ.. అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాలో రేపటి నుంచి జరుగనున్న సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటున్న బాలికలకు మామునూరు సిఐ పూర్ణచందర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కోచ్ పోలేపాక వినయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు రాజు, కిరణ్మయి, అసోసియేషన్ ప్రతినిధులు తాబేటి నాగరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధి శిక్షణలు మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం

- డాక్టర్ అనితా రెడ్డి

**మట్టెవాడ, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు యమడాల హనుకాంత్ అధ్యక్షతన కొండపర్తి గ్రామంలో మహిళలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లను అందచేశారు. అదేవిధంగా నూతనంగా కొండపర్తి గ్రామంలోని 40 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయూ పాలకమండలి సభ్యురాలు, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, ఆంటీ



హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిఐ రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ స్వయం ఉపాధి శిక్షణలు మహిళల ఆర్థికాభి వృద్ధికి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని వాటిని వినియోగించుకొని మహిళలు వారి కాళ్ళపై వారు నిలబడాలన్నారు. మహిళాభివృద్ధిలోనే దేశాభివృద్ధి దాగి ఉందని, ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం అంతా బాగుంటుందని అన్నారు. మహిళా సాధికారత, మహిళల భద్రత విషయంలో తమ డిపార్ట్మెంట్ ఎప్పుడు ముందుంటుందని, సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సిఐ రమేష్ అన్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందచేశారు. కొత్తగా శిక్షణ మొదలు పెడుతున్న వారికి ఉచితంగా టైలరింగ్ మెటీరియల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కరుణ, అజయ్, వార్డ్ మెంబర్లు కట్కూరి, స్వాతి, కట్ట సాంబరాజు, మాజీ సర్పంచ్ కట్కూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం

భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 18 ( పీపుల్స్ డైరీ ):** మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన భూపాలపల్లి సబ్ డివిజనల్ డి.ఎస్.పి సంపత్ రావు నేరాల నియంత్రణ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని అన్నారు. కమ్యూనిటీ పోలీస్ ప్రజల సహకారంతో. 15 సీసీ కెమెరాలను మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నర హరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో. గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయగా భూపాలపల్లి సబ్ డివిజన్. డి.ఎస్.పి సంపత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ. తెలంగాణ పోలీస్ శాఖ రాష్ట్రంలో కమ్యూనిటీ పోలీసింగ్ అత్యంత సేవలను అందిస్తుందని. ప్రతి గ్రామంలో



పోలీసులు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నారని. ప్రతి కేసు విషయంలో ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు రక్షణ కల్పించేలా పోలీస్ వ్యవస్థ కృషి చేస్తున్నదని. ప్రజల్లో నేరాల నియంత్రణ భద్రతకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని నేర పరిశోధన వేగంగా పూర్తి చేస్తూ సీసీ కెమెరాల సహాయంతో నిందితులను పట్టుకునేందుకు నిఘా నేత్రాలు దోహదపడుతున్నాయని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరాలు తగ్గుముఖం పడుతున్నాయి. మండలంలోని



అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నిఘా వ్యవస్థ మరింత పటిష్టంగా ఉంటుందని అందుకు అన్ని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామ ప్రజలకు డి.ఎస్.పి అభినందనలు తెలియజేశారు. డి.ఎస్.పి వెంట చిట్యాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ వై. సతీష్, మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో దిండిగల రాజేందర్

ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పట్టణంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ పాల్గొన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 13వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో, ఆంధ్రా బ్యాంక్ యూత్‌కు చెందిన సాంబ మహేష్ అండ్ టీం, ఇంద్రానగర్ యూత్, దేరంగుల పోశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను దిండిగల రాజేందర్ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడి గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు గినారపు మహేందర్, మండల సోషల్ మీడియా నాయకుడు ములగండ్ల ఉపేందర్, యువజన నాయకులు మునుగంటి శివ, కిషన్ ప్రసాద్ పాసి, పరకపల్లి రవి, కాజా పాషా, రాంలాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కరకగూడెం, సెప్టెంబర్ 18(పీపుల్స్ డైరీ ) :** తెలంగాణలో గిరిజనుల (ఎస్టీ) రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడం ద్వారా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు,నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో మునుపెన్నడూ లేని విధంగా అవకాశాలు లభించాయని హర్షం వ్యక్తం చేస్తూ గిరిజన సంఘాలు,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. గిరిజనుల దశాబ్దాల కలలను సాకారం చేస్తూ గత ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ




ఉపాధ్యక్షులు కొమరం రాంబాబు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 500 జనాభా కలిగిన గిరిజన గూడెలు, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం వల్ల గిరిజనులే సర్పంచ్‌లుగా మారి,తమ ప్రాంతాలను తామే స్వయంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం దక్కిందని పేర్కొన్నారు.ప్రత్యేక పంచాయతీలుగా మారడం వల్ల ప్రభుత్వ నిధులు నేరుగా ఆయా గ్రామాలకు కేటాయించబడ్డాయని,మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మారడంతో పాటు,తాగునీరు మౌలిక వసతుల కల్పన వేగవంతంగా జరిగిందని వారు గుర్తుచేశారు. గిరిజన సంక్షేమానికి,ఆత్మగౌరవానికి పెద్దపీట వేసిన కేసీఆర్ నిర్ణయాలు తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయని ఈ సందర్భంగా గిరిజన సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి,గిరిజన మండల నాయకులు మలకం వెంకటేశ్వర్లు,కొమరం విశ్వనాథం,తాటి వెంగళరావు,గొగ్గల నారాయణ,తోలెం రామారావు,సోయం సునీల్, ఈసం రఘుబాబు, పడిగా అశోక్,పోగు వెంకటేశ్వర్లు,బైరిశెట్టి చిరంజీవి,గుడ్ల రంజిత్ కుమార్,కటకం లెనిన్,ఏల్లు రామకృష్ణారెడ్డి,పటాన్ యాకుబ్ ఖాన్,నిట్టా ఏడుకొండలు,సయ్యద్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలి

గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి సీపీఎం వినతి

ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) : ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్యనగర్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం లలిత, పంచాయతీ కార్యదర్శి నాగమణికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు ముందుగా సుందరయ్యనగర్‌లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పంచాయతీ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. శాఖ కార్యదర్శి కొడెం బోస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ, ఇల్లందు పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. సుందరయ్యనగర్‌లో సింగరేణి ప్రధాన కాలువ ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలువ నిర్మాణాన్ని సింగరేణి సంస్థ ద్వారా చేపట్టాలని, అప్పటివరకు కాలువలో పేరుకుపోయిన సిల్ట్, చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు, పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు. మిషన్



భగీరథ నీటి సరఫరా వారంలో నాలుగు రోజులు సక్రమంగా జరగడం లేదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. పాత పైప్‌లైన్లను తొలగించి కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని, డౌన్ ఏరియాలో నాలుగు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రహదారికి ఇరువైపులా, ఖాళీగా ఉన్న ఇళ్ల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని, కోతులు, వీధికుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు సభ్యురాలు సోమ సుజాత, 4వ వార్డు సభ్యుడు శ్రీకాంత్ పాసి, సీపీఎం సీనియర్ నాయకులు అబ్బాస్, సోమకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, నవజాత శిశువులకు ప్రత్యేక వైద్య శిబిరం

**హనుమకొండ, సెప్టెంబర్ 18 :** ఉమ్మడి వరంగల్ జిల్లా సహా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులోకి వచ్చిందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు తెలిపారు. నవజాత శిశువులు, చిన్నారులలో తలెత్తే ఆరోగ్య సమస్యల నివారణార్థం ప్రతి నెలా ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను అందించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం రోజున హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ పిల్లల ఆరోగ్య భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు కోరారు. అపాయింట్‌మెంట్లు, ఇతర వివరాల కోసం 9618328673, 9247565105 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఈ విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సిబ్బంది వి.కె. రెడ్డి, చంద్రకాంత్, మహేష్, విజయ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.





## వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**మట్టెవాడ, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లోని గుమస్తాలు, కార్మికులకు శుక్రవారం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ బండి జనార్ధన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, డిఎంఓ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ రాము, సూపర్వైజర్ గంగాధర్ లు హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కోశాధికారి మల్లూరి బాబురావు, కర్ర వెంకన్న, కాసర్ల రాజు, జారతి వెంకటేశ్వర్లు, బేతి అశోక్, హరి, బత్తుల నవీన్, సకినాల విజయ్, సందీప్, భేతి రాజు రణదీప్, యోగి, రేపల్లె రాజు, వ్యాపారస్తులు, కార్మికులు, గుమస్తాలు, వినియోగ దారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంజీఎం విద్యార్థులు



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీల్లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీలకు పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 బాలుర కబడ్డీ విభాగంలో ఎండీ. బాబూర్ రేయాన్, ఎం. అన్వేశ్ వర్మ, ఎం. రక్షిత్ కుమార్, కె. కౌశిక్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్-14 బాలుర వాలీబాల్ విభాగంలో ఎండీ. రెహాన్ బాబా, జె. నవలేష్, ఎం. రక్షిత్ కుమార్, ఎం. శివసాయి ఎంపికయ్యారు. అండర్-17 బాలుర ఖోఖో విభాగంలో ఈ. ప్రణయ్, వాలీబాల్ విభాగంలో ఎం. యశ్వంత్, ఎస్. రోషన్ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంజీఎం పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్న ప్రసాదం వితరణ



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన మహా గణపతిని, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు రావిశెట్టి రమేష్ దంపతులచే మొగుళ్ళపల్లి శివాలయం ప్రధాన అర్చకులు భైరవభట్ల వెంకటేశ్వర శర్మ మహా గణపతి పూజా కార్యక్రమం నిర్వహించగా కందుల సమ్మయ్య పుట్ట స్వప్న మహేందర్, నడిగోటి అక్షిత రాము భక్తులకు ప్రజలకు మహా అన్న ప్రసాదలను అందజేశారు. అనంతరం ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు రావిశెట్టి రమేష్, అన్నదాతలు కందుల సమ్మయ్య, పుట్ట మహేందర్ నడిగోటి రాము ఆ మహా గణపతి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుబీక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరంమహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రావిశెట్టి రమేష్, దేవునూరి సాంబయ్య, వనం ఓదెలు, చెక్క అశోక్, దేవునూరి కుమార్, చెక్క సాంబయ్య, బోళ్ల సాంబమూర్తి, నీరటి, మహేందర్, దేవునూరి నరేష్, అన్నారపు శ్రీకాంత్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పీఆర్టియు టిఎస్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక




**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండలంలో పి ఆర్ టి యు టిఎస్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. నోముల రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా. నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారిగా బండి శ్రీనివాస్ పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా గడ్డం అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శిగా పసునూటి రాము, మండల అసోసియేట్ అధ్యక్షులుగా జి చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులుగా ఎన్ రఘుపతి, మండల మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా బి.సుమతి, మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా భాగ్యశ్రీ, కార్యదర్శులుగా బి.రాజ్ కుమార్, డి నాగరాజు, ఎన్ రాధిక, జె కవిత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పిఆర్టియు టీఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కుసునపు కిరణ్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పింగిలి విజయపాల్ రెడ్డి హాజరుకాగా నూతన కార్యవర్గం ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పనిసరి



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జంగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యకర ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని, తల్లిదండ్రులు చిన్నారులకు తల్లిపాలు, బలవర్ధకమైన ఆహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం చిన్నారులకు టీహెచ్ఆర్, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎస్.మానస, ఆయా జి.నర్మద, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మట్టెవాడ, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం సంబధిత అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు. పరిశీలన అనంతరం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో ఆసుపత్రి భవన నిర్మాణం, మౌలిక వసతులు, విద్యుత్, పారిశుధ్యం తదితర పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య



సేవలు అందుబాటులోకి వస్తాయని అందుకు ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు రాం కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ జిడబ్ల్యూఎంసి రాజకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆనందం, ఆర్ అండ్ బీ ఈఈ రాజేందర్, ఆర్డీఓ సుమ, ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్వాణన్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్ ఏ నూర్‌కు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మస్జిద్ ఏ నూర్ అభివృద్ధి, నిర్వహణతో పాటు మతపరమైన కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందు కు శుక్రవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మస్జిద్‌లో జరిగిన సమావేశంలో పెద్దలు, మతపెద్దలు, స్థానిక ముస్లిం సమాజ ప్రతినిధుల సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మస్జిద్ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కమిటీ పనిచేయాలని నిర్ణయించారు. మస్జిద్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మతపరమైన కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, ముస్లిం సమాజానికి ఉపయోగపడే సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మొహమ్మద్ ఫజల్, ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ ఖాజా, కార్యదర్శిగా ఎన్.కె.సలీం, ఖజానాదారుగా మొహమ్మద్ ఉమర్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మస్జిద్ పెద్దలు, ముస్లిం మతపెద్దలు, స్థానిక ముస్లిం ప్రజలు అభినందనలు తెలిపారు. మస్జిద్ ఏ నూర్ అభివృద్ధికి అందరినీ కలుపుకొని, సమన్వయంతో నూతన కమిటీ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. మస్జిద్ అభివృద్ధితో పాటు సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ కమిటీ ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## ఘనంగా మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా ఎంపిక పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మండల ఎస్‌జీఎఫ్ చైర్మన్, ఎంఈవో ఎండీ అఫ్రోజ్ అహ్మద్ హాజరయ్యారు. వారు జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పోటీలకు తరలివచ్చిన విద్యార్థి క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీలకు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడంతో మైదానం సందడిగా మారింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభించిన సర్పంచ్ ఎస్సై



**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను హెడ్మాస్టర్ సింగిల్ విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో. పిడి గుండెల్లి రాజయ్య సమక్షంలో. మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఎస్సై ముప్పు సురేష్ ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 200 మంది బాల బాలికలకు అండర్ 17 కు హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి, గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఎస్సై ముప్పు సురేష్ మాట్లాడుతూ. క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రీడా స్ఫూర్తి, ఓర్పు, క్రమశిక్షణ, అలవాడతాయని ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అదేవిధంగా గెలుపోటముల సమానంగా తీసుకొని సోదర భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ క్రీడాల్లో అందరూ పాల్గొని మీయొక్క అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికై,మీ పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించా రు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి నరేష్, పీడీలు సందీప్, మహేష్, సంతోష్, అజయ్ కార్తీక్, సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్, అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, కళ్యాణి, లలిత, పద్మ, శ్రీకల, జడ్పీహెచ్ఎస్ పెడిసిల్ల ఉపాధ్యాయులు అంకుష్, అటెండర్ మజార్ విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేదల కంటి వెలుగే లక్ష్యం..

- భారత ప్రధాని నరేంద్రమోదీ చూపిస్తున్న సేవా మార్గాన్ని అనుసరిస్తున్నా రాణా
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్



నర్సంపేట పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 18 : నర్సంపేట నియోజకవర్గంలోని పేద, నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయం.

రాజకీయం అంటే అధికారం కాదు, ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశం. అది యువతతోనే సాధ్యం అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం రోజు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న 54 మంది లబ్ధిదారులను శుక్రవారం రోజు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చూపిస్తున్న సేవా మార్గంలో పయనిస్తూ పేద ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,శంకర ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు కంటి శస్త్రచికిత్సలు అవసరమైన 170 మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం పొందలేని పేదలకు ఎంతో మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.కంటి చూపు ప్రతి మనిషి జీవితానికి ఎంతో ముఖ్యమని, చూపు సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. వైద్య సేవలను కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ఆరోగ్య పరిరక్షణ కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాజ్య సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..., రాజ్యసభ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కోవా లక్ష్మణ్ పిలవగానే స్పందించి ఈ కార్యక్రమానికి విచ్చేసి, కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులను పరామర్శించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ కోవా లక్ష్మణ్ అన్న ఆశీస్సులు, ప్రోత్సాహంతో నర్సంపేట నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావడం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరమవుతున్న వారికి అండగా నిలవడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజా సేవను బాధ్యతగా భావిస్తూ భవిష్యత్తులో కూడా ఉచిత వైద్య శిబిరాలు,కంటి వైద్య సేవలు,అవసరమైన వారికి వైద్య సహాయం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, శంకర్ ఐ ఫౌండేషన్ ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో నిజమైన ఓటర్ల గుర్తింపే లక్ష్యం

## నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు స్పందించాలి - ఆర్డీఓ డీఎస్ వెంకన్న

**ఆత్మకూరు, సెప్టెంబర్ 18(పీపుల్స్ డైరీ) :** అసలైన ఓటర్లను గుర్తించడమే సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని ఆత్మకూరు ఆర్డీఓ డీఎస్ వెంకన్న తెలిపారు. సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా స్పందించి, తమకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా ఉండేలా ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్ ఎన్.జగన్మోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలు, ధ్రువపత్రాల సమర్పణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు పొందిన ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో స్పందించి, తమ అర్హతకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు.



సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి సమర్పించే ధ్రువ పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆర్డీఓ సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా, అనర్హమైన లేదా తప్పులున్న వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామస్థులు కూడా అధికారులకు సహకరించి సర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అదనపు గిర్దావర్ హారిక, గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య, జీపీఓ సారయ్య, జూనియర్ అసిస్టెంట్లు సతీష్, రాజు, పంచాయతీ కార్యదర్శి నిర్మల్‌కుమార్, బీఎల్ఓలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో అన్నదానం!

## కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి..

**మణుగూరు సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మణుగూరు నూతన పోలీస్ స్టేషన్‌లో భక్తి శ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించు కోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై రావుఫ్ తదితర పోలీస్ అధికారులు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికు లు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భక్తి కార్యక్రమాలతో పాటు ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తుల్లో ప్రత్యేకంగా నిలిచింది.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆత్మకూర్, సెప్టెంబర్ 18(పీపుల్స్ డైరీ) :** మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన మాదాసి సూరయ్య (57) అక్కంపేట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ గురువారం అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 4000 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన మాదాసి సూరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్,స్థానిక నాయకులు మాదాసి నవీన్,కొలిపాక సురేష్,మాదాసి బిక్షపతి,మాదాసి సురేందర్, మాదాసి కుమారస్వామి, మాదాసి సారంగం, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

## నర్సంపేట భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సీఐ శ్రీనివాస్ అవగాహన



**నర్సంపేట, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు మాదక ద్రవ్యాలు వివిధ సంఘటనల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట సిఐ శ్రీనివాస్ తెలిపారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని నర్సంపేట పట్టణ సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ గాదె సింధూ రమేష్ అధ్యక్షతన సదస్సు జరగగా ముఖ్య అతిథులుగా సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటంతో పాటు యువత మాదకద్రవ్యాల అలవాటును తిరస్కరించే జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్, ప్రిన్సిపల్ మనోహర్, దేవేందర్, భరత్, రాకేష్, లేహణ, పోలీస్‌సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సేవలో ప్రధాని మరింత కాలం కొనసాగాలి

## ఆశీర్వాద దీపాన్ని వెలిగించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ సేవలో మోదీ మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ జూలూరు రాజా రాణి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు బాల్నే జగన్, శీలం సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయకర్, బిజెపి నర్సంపేట పట్టణ, రూరల్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల కళ సాకారం

## మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

**నర్సంపేట, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన గొల్లపల్లి సువార్త సంతోష్ పోన్నయ్య రాము కుటుంబాలకు నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన నూతన రేషన్ కార్డులను వారికి మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి అనేది ఒక అలంకారమే తప్ప పేద ప్రజలకు పనిచేయడానికి ఏ పదవితో సంబంధం లేదు అని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా



తీవ్ర అన్యాయం చేసిందని.. పేద కుటుంబాల పట్ల పట్టింపు లేనట్టు వ్యవహరించిందని అన్నారు.



# పినపాక జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు - రేపే ప్రారంభం

**పినపాక సెప్టెంబర్ 18, (పీపుల్స్ డైరీ) :** 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో పినపాక జోనల్ స్థాయి క్రీడా పోటీలు రేపు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య తెలిపారు. సెప్టెంబర్ 19న ఏడుళ్ళ బయ్యారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరగనున్నాయి. ఇందులో పినపాక, కరకగూడెం మండలాల స్థాయిలో ఎంపికైన క్రీడాకా రులు మాత్రమే పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన ట్లు తెలిపారు. కావున సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికైన క్రీడా కారులతో నిర్ణీత సమయానికి హాజరై పోటీలను విజయవంతం చేయాలని విద్య శాఖ అధికారి కొమరం నాగయ్య కోరారు.

# ఫ్రోబెల్ విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు



**గణపురం, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** నారాయణగిరి పల్లి గ్రామానికి చెందిన బండి గట్టు స్వామి వినోద దంపతుల కుమార్తె, ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని బండి ప్రియమణి ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జగిత్యాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రియమణి సాధించిన విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివ శంకర్, డైరెక్టర్లు ఎస్. జగన్ రెడ్డి, ఎల్. యాదగిరి, వెల్తుర్లపల్లి ఉపసర్పంచ్ సలువాది సుప్రియ, ఉపాధ్యాయ బృందం ఆమెను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రియమణి పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషి, చదువుపై అంకితభావంతో ఈ విజయాన్ని సాధించిందని కొనియాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ప్రియమణి విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తన విజయానికి పాఠశాలలో అందిన నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఎంతగానో దోహదపడ్డాయని ప్రియమణి తెలిపింది.

# పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలి. : ఎమ్మెల్యే మురళీ నాయక్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జీఓ 58 కింద 50 నుంచి 70 గజాల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదల ఇళ్లను క్రమబద్ధీకరించి వారికి హక్కులు కల్పించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 1,600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో జీఓ 58 కింద నిరుపేదలు చిన్నచిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, అలాంటి పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో న్యాయం జరిగేలా వారి ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలని అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు.

### 1,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పేదలు ఇళ్ల నిర్మాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకెళ్లారు. కొత్తబజార్ ప్రాంతానికి 500, మున్సిపాలిటీ పరిధిలో మరో 1,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రిని కోరారు.

### ఏజెన్సీ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే లబ్ధిదారులు అటవీ శాఖకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో ఆటంకాలు లేకుండా సంబంధిత అటవీ అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు.

### అసంపూర్తి పంచాయతీ భవనాలకు అదనపు నిధులు

గత ప్రభుత్వం గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.12 లక్షల చొప్పున నిధులు కేటాయించినప్పటికీ, ఆ నిధులు భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి సరిపోక అనేక గ్రామాల్లో పంచాయతీ భవనాలు అసంపూర్తిగా మిగిలిపోయాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో కొన్ని గ్రామపంచాయతీలకు సొంత భవనాలు లేక పాలనాపరమైన కార్యకలాపాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాలను పూర్తిచేసేందుకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సుందరయ్య నగర్‌లో రోడ్లపైనే చెత్త కుప్పలు..

## శ్రీవిద్యా డిగ్రీ కాలేజీ పక్కనే రోడ్డుపై చెత్తాచెదారం -- పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల పట్టింపేది?



**మణుగూరు, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యలో శ్రీవిద్యా డిగ్రీ కాలేజీ పక్కన ఉన్న సందులో రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం భారీగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు, ఇతర చెత్త రోడ్డుపక్కన దర్శనమిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మార్చుతున్నాయి. విద్యార్థులు, స్థానికులు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఈ ప్రాంతాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఇప్పటికైనా స్పందించి సుందరాయనగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, శాశ్వత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నిక

**వరంగల్, సెప్టెంబర్ 18 (పీపుల్స్ డైరీ) :** రాజీవ్ ఆరోగ్యశ్రీ వరంగల్ జిల్లా ఉద్యోగుల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కొండపర్తి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీగా నల్లబెల్లి అనిల్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మోటే మహేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా దాంతోజు కుమారస్వామి ట్రెజరర్ గా గంట రజిని రామ రాము సోషల్ మీడియా మెంబర్స్ గా నూనె ఆనంద్ పాలకుర్తి అనిల్ తేజ సాంబరి రాజేష్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వినీత కోమల బేబీ రాణి కరుణాకర్ స్వాతి ఎన్నికయ్యారు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.

**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com